హైద్రాబాదులో సంపాదకుని హత్య
3-వ పేజీ

ఆంధ్రపత్రిక

గాంధి కళాశాల శంకుస్థాపన: రాజాజీ ఉద్బోధ
3-వ పేజీ

3/7/63

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 143 TUESDAY 24th AUGUST 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

అక్టోబరు 2 న రాష్ట్రమంతటా మద్యనిషేధ కార్యక్రమ విస్తరణ

శాసనసభా కాంగ్రెస్‌పార్టీ నిర్ణయం

చెన్నపట్నం, ఆగస్టు 23: చెన్నరాష్ట్రంలో మిగిలిన తొమ్మిది జిల్లాలలో, అనగా విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, చెంగల్పట్టు, చెన్నపట్నం, తిన్నవెల్లి, రామ్నాడు, దక్షిణార్కాడు జిల్లాలలోనూ మద్యనిషేధ కార్యక్రమమును 1948 అక్టోబరు 2 వ తేదీని విస్తరింపచేయవలెనని మద్రాసు లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ నిన్నసాయంకాలం సమావేశంలో నిర్ణయించింది.

మద్యనిషేధమును రాష్ట్రంలోనిమిగతా ప్రాంతాలలోకూడా అమలుజరుపు విషయమై పార్టీ మూడు రోజులు సాయంకాలంవేళ సమావేశమై చర్చించి చివరకు నిన్నరాత్రి తుదినిర్ణయానికి వచ్చింది.

మద్యనిషేధమును విస్తరింప చేయుటను ఆరుమాసములు వాయిదా వేయవలెనని పార్టీ కార్యవర్గం ప్రవేశపెట్టిన సూచనను గాని, నిర్ణయం చేయుటకు ఆగస్టు మాసాంతంవరకు వ్యవధికావలెనని పార్టీ కార్యవర్గం నిన్న కోరిన కోరికనుగాని పార్టీ మన్నించలేదు. చివరకు ప్రధాని, కార్యవర్గంకూడా పార్టీ నిర్ణయమునకు అంగీకరించిరి. ప్రధాని వ్యవధికావలెనను తమ తీర్మానమును ఉపసంహరించుకొనిరి.

అయితే ఈ తొమ్మిది జిల్లాలలోనూ మద్యనిషేధకార్యక్రమమును అమలుపరుచు బాధ్యత చాలవరకు కాంగ్రెస్ శాసన సభ్యులపైనే విడిచిపెట్టబడునని ప్రధాని రామస్వామిరెడ్డిగారు సభాంతమున హెచ్చరించిరి.

మొన్న సాయంకాలం చర్చవల్ల మిగతా తొమ్మిది జిల్లాలలోనూ మద్యనిషేధ కార్యక్రమమును విస్తరించు విషయమై వాయిదాకు సభ్యులు ప్రాతికూల్యము నుగ్రహించి ప్రధాని రామస్వామి రెడ్డిగారు సభను నిన్నటికి వాయిదావేసి, మంత్రులతోనూ, కొందరు కాంగ్రెసు ప్రముఖులతోనూ నిన్న ఉదయం సమాలోచనలు జరిపిరి. నిన్న మధ్యాహ్నం 3.30 గంటలకు మంత్రులందరిని, పార్టీ కార్యవర్గ సభ్యులనూ, ఆంధ్ర, తమిళరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శులనూ ప్రధాని వారి స్వగృహములో సమావేశపరచి విషయమును చర్చించిరి. ఆగస్టు నెలాఖరువరకూ ఈ విషయమై నిర్ణయించుటకు వ్యవధి కావలెనని పార్టీని కోరుటకు ప్రధాని యింట సమావేశంలో తీర్మానించబడింది. ఆ తొమ్మిది జిల్లాలలోని కాంగ్రెస్ శాసన సభ్యులను, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యదర్శులను, పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యదర్శులను సంప్రతించుటకు గాను ఈ వ్యవధి కావలెనని తీర్మానంలో చెప్పబడింది.

సాయంకాలం పార్టీ సమావేశం కాగానే ప్రధాని రామస్వామిరెడ్డిగారు ఈ తీర్మానమును ప్రతిపాదించి, అట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులను సంప్రదించు అవసరంవున్నదనీ, వ్యవధి కావలెననీ చెప్పినారు. ఆ జిల్లాల శాసనసభ్యులు సమావేశంలోనే వున్నారనియూ, జిల్లా కాంగ్రెస్ నాయకులతో వేరే సంప్రతించవలసిన అవసరం లేదనియూ, ఆయా జిల్లాలలో కాంగ్రెస్‌వారి అభిప్రాయమును విశదపరచుటకు శాసనసభ్యులే చాలుదురనియూ కొందరు సభ్యులు వాదించుచూ ప్రధాని తీర్మానమును ప్రతిఘటించిరి. ఒకరిద్దరు సభలోని వారందరూ తీర్మానమును సమర్థించిరి. మద్యనిషేధ కార్యక్రమము వాయిదా వేయరాదని తెన్నేటి విశ్వనాథం, మానగాల పట్టాభిరామయ్య ప్రభృతులు, శ్యామనాథస్ ఈ పక్షమునందు చెప్పిరి. వ్యతిరేక పార్టీ అభిప్రాయములను త్రోసివేయుట మాత్రమేనని [illegible] చెప్పుచుండిరి.

[illegible] పార్టీ సమావేశం [illegible] ప్రధాని రామస్వామిరెడ్డిగారు ఈ తీర్మానమును ప్రతిపాదించి, అట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులను సంప్రదించు అవసరంవున్నదనీ, వ్యవధి కావలెననీ చెప్పినారు. ఆ జిల్లాల శాసనసభ్యులు సమావేశంలోనే వున్నారనియూ, జిల్లా కాంగ్రెస్ నాయకులతో వేరే సంప్రతించవలసిన అవసరం లేదనియూ, ఆయా జిల్లాలలో కాంగ్రెస్‌వారి అభిప్రాయమును విశదపరచుటకు శాసనసభ్యులే చాలుదురనియూ కొందరు సభ్యులు వాదించుచూ ప్రధాని తీర్మానమును ప్రతిఘటించిరి. ఒకరిద్దరు సభలోని వారందరూ తీర్మానమును సమర్థించిరి. మద్యనిషేధ కార్యక్రమము వాయిదా వేయరాదని తెన్నేటి విశ్వనాథం, మానగాల పట్టాభిరామయ్య ప్రభృతులు, శ్యామనాథస్ ఈ పక్షమునందు చెప్పిరి. వ్యతిరేక పార్టీ అభిప్రాయములను త్రోసివేయుట మాత్రమేనని [illegible] చెప్పుచుండిరి.

అట్లు ప్రధాని అంగీకరించినందువల్ల ఇప్పుడు వోటు తీసుకోనవసరంలేదని శ్రీ కళా వెంకట్రావుగారు చెప్పిరి. కొని సభ్యులు వోటు తీసుకొని తుది నిర్ణయమైనట్లు ప్రకటింపబడవలెనని ఒత్తిడి తెచ్చిరి. చివరకు వోటింగు జరిగినది. మిగిలిన జిల్లా లన్నిటిలోనూ మద్యనిషేధమును అమలుజరుపుటకు అనుకూలముగా దాదాపు సభ్యులందరూ వోటుచేసిరి. ప్రతికూలముగా ఒక్కరుమాత్రం (పిఠాపురం యువరాజాగారు) వోటుచేసిరి. వచ్చిన ముగ్గురు నలుగురు మంత్రులు, మరొక సభ్యుడు తటస్థముగా నుండిరి.

అనంతరం ప్రధాని రామస్వామి రెడ్డిగారు ఈ జిల్లాలలో మద్య నిషేధమును అమలుజరుపు బాధ్యత అంతయూ ఆజిల్లాల శాసనసభ్యులపైనే ఉండగలదని చెప్పిరి. కార్యక్రమమును అమలుజరుపుటకు తగినంత పోలీసు సిబ్బందిని ఇవ్వజాలరని కూడా తెలిపిరి. ఎప్పటికప్పుడు శాసన సభ్యులు వారివారి జిల్లాలలో మద్యనిషేధం ఎట్లు అమలు జరుగుచున్నదీ, శాసన సభ్యు లెంతెంత పాటుపడుచున్నదీ, వ్రాత పూర్వకముగా ప్రభుత్వమునకు పంపవలెనని చెప్పిరి. మొత్తంగంటసేపు చర్చ తరువాత సభ ముగిసినది.

బర్మా మలయాల సంక్షుభిత స్థితి

సయాం ఆందోళన

బర్మా, ఆగస్టు 22: "బర్మాలో నూ మలయాలోనూ కమ్యూనిస్టులు సాగించుచున్న సంక్షోభములు సయామ్ ప్రభుత్వమునకు చాలా ఆందోళన కలిగించుచున్నవి. కాని ప్రమాదపరిస్థితి స్వదేశానికి పాకేయెడల ప్రభుత్వం దానిని ఎదుర్కొనడానికి సర్వసిద్ధంగానే ఉన్నది." అని ప్రధాన మంత్రి పిబుల్ సంగ్రామ్‌కు సన్నిహితుడైన అధికారి ఒకడు ప్రకటించెను. మలయా సరిహద్దున కమ్యూనిస్టులను అణచివేయుటలో బ్రిటిష్ అధికారులకు శాయశక్తులా తోడ్పడవలసిందని సయామ్ ప్రభుత్వం స్థానిక సైనికాధికారులకు ఉత్తర్వులు జారీచేసినదట.

బర్మాసరిహద్దు ముందుజాగ్రత్త కోసం సైనికులను ఇదివరకే పంపడం అయినదనీ, పరిస్థితి విషమించినట్లయితే అదనపు సైన్యములను ఉరికించడమగునని ఆ అధికారివెల్లడించెను. నేటిరాత్రి చాలా ప్రధానమైన మంత్రివర్గ సమావేశం ఒకటి జరుగనున్నది. ఆంతరంగిక విభేదాల మూలమున మంత్రివర్గానికి పతనావస్థ దాపురించినదని బాంగ్‌కాక్‌లో గత వారంనుండి ప్రచారం అవుతున్న వదంతులు నిరాధారములని అధికారవర్గములు ప్రకటించినవి.

బెర్లిన్‌లో అమెరికన్ ఉద్యోగి అపహరణ

రష్యన్ మిలిటరీ పోలీసుల చర్య

బెర్లిన్, ఆగస్టు 22: అమెరికన్ సమాచారశాఖ కంట్రోల్ డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ థామస్ హెడెన్‌ను నల్లగా రష్యన్ మిలిటరీ పోలీసులు మధ్యబెర్లిన్‌లోని లెటస్ట్రాలోని పాట్స్‌డామ్ పోస్టు ఆఫీసుదగ్గర అమాంతం ఒక జీపుకారులోపడవేసి రష్యన్ భూభాగంలోకి ఎత్తుకపోయినారు. ఇదేడు బ్రిటిషు ప్రాంతంలో 10 గజాలు లోపలవుండగానే ఈ అరుపాయిత్యం జరిగెనని తెలుస్తున్నది. హెడెన్ తన భార్యతోనూ, ఇద్దరు పిల్లలతోనూ చౌకులోవున్నాడు. ఈ చౌకు బ్రిటిషు ఆక్రమిత బెర్లిన్ భాగంలోనిదే. నల్లగు రష్యన్ మిలిటరీ పోలీసులు టామీ తుపాకులతో ఒక జీపులోవచ్చి ఈ పని చేశారు.

తనభర్తను రష్యన్‌పోలీసులు ఎత్తుకొనిపోయినగాథను హెడెన్‌పత్ని ఈ విధంగా తెలియజేస్తున్నది: "బ్రిటిషు భూభాగానికి ఆనుకునివున్న రష్యన్ ప్రాంతపు సరిహద్దున హెడెన్ సరదాకు ఏనో ఫోటో లుతీస్తున్నాడు. హఠాత్తుగా ఒక జీపు వచ్చింది. రష్యనులు నా భర్తను అమాంతం పట్టుకొని జీపులో పడవేశారు. కొద్దిదూరంలోఅక్కడేవున్న బ్రిటిష్ మిలిటరీ పోలీసులకు బిగబజేబట్లుగా నేను కేకవేశాను. బి.టి.పోలీసు కొంచం దూరంలో వున్నందున రష్యను పోలీసులచర్యకు అడ్డుపడడానికి వీలులేకపోయింది. బ్రిటిష్ పోలీసులు అంతట నన్ను భద్రతకోసం అమెరికన్ పోలీసులకు అప్పగించారు. నా భర్త ఫోటోలు తీస్తున్న ప్రాంతం రష్యనులదని వారు అప్పటిదాకా తెలియదు. బ్రిటిషువారి ప్రాంతమేనని నిశ్చయంతరంగా పోటోలు తీసుకోవచ్చునని అనుకున్నాము."

అమెరికన్ సమాచారశాఖ డిప్యూటీ డైరెక్టర్ థామస్ హెడెన్‌ను రష్యను మిలిటరీ పోలీసులు రష్యా ఆక్రమిత ప్రాంతంలోనే సరిహద్దుదాటి 10 గజాలు అవతలవుండగా అరెస్టుచేసినమాట వాస్తవమని ఒక బ్రిటిషుప్రతినిధి తెలియజేస్తున్నాడు. ఈ విషయంలో బ్రిటిషువారు ఏవిధమైన చర్యా తీసుకోవలసిన అగత్యంలేదనీ, అతడు అమెరికన్ పౌరుడుకాబట్టి, బాధ్యతఅంతా అమెరికనులదేననీ కూడా ఇతడు అంటున్నాడు.

ఈ ఒక్క అగస్టు మినహా పోట్స్‌డాంప్లాట్జ్ ప్రాంతంలోనే వున్నదట. చౌకు పూర్తిగా నిర్మానుష్యమైనట్లు కనబడుతున్నదనీ, ఈరోజు మధ్యాహ్నమే అమెరికన్ మిలిటరీ పోలీసులను అక్కడనుండి ఉపసంహరించడమైనదనీ కూడా ఈ బ్రిటిషుఉద్యోగి తెలియజేస్తున్నాడు; దాదాపు 200 గజాలదూరాన 1000 మంది జర్మనులు బ్లాక్‌మార్కెట్ వ్యాపారం సాగిస్తున్నారట.

థామస్ హెడెన్‌ను చెరవిడిపించడానికి అమెరికన్ మిలిటరీప్రభుత్వం తగిన చర్యలు తీసుకొంటుందని అమెరికన్ ప్రచార శాఖాధికారి కర్నల్ గార్డన్ టెక్స్‌లర్ ఈరాత్రి ప్రకటించారు. హెడెన్ పత్ని టెలిఫోన్‌ద్వారా భర్త అగస్టువృత్తాంతాన్ని తనకు తెలియజేసినట.

సి. ఐ. డి. అధికారి అరెస్టు

బెర్లిన్, ఆగస్టు 22: ఇవాళ అపరాహ్నం, బెర్లిన్‌లోని రష్యా ప్రాంతపు సి. ఐ. డి. శాఖ అధిపతి అయిన ప్రాంక్ ఎర్డ్‌మన్ బ్రిటిషుప్రాంతంలో ఒకప్రదర్శనశాలలో ముష్టియుద్ధ విన్యాసం చూచుచుండగా, బ్రిటిష్ పోలీసులు ఆయనను అరెస్టుచేసినట్లు రష్యన్లకింద నడుచుచున్న జర్మన్ వార్తాసంస్థ నేటిరాత్రి ప్రకటించినది.

గ్రీసు అంతర్యుద్ధ తుదిఘట్టం

గొరిల్లా సంహార కాండ సమాప్తమైనట్లే

ఏథన్సు, ఆగస్టు 22: గొరిల్లాల ప్రమాదమునుండి దేశము పూర్తిగా బైటపడినదనీ, గ్రామోస్ పర్వతములలో జరుగుతున్న యుద్ధం తుదిఘట్టమును సమీపించినదనీ, గ్రీసు యుద్ధ శాఖా మంత్రి జార్జి స్ట్రాబోస్ నేడొక పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించెను. "ఈ మహా విపత్తునుండి దేశమును సంరక్షించినందుకు గ్రీకుజాతి యావత్తూ మన జాతీయ సైన్యమునకు కృతజ్ఞతాబద్ధమై యుండవలెను. పునరాక్రమిత ప్రాంతములలో శాంతిభద్రతలు సత్వరమే నెలకొల్పబడును. అక్కడక్కడ ఇంకా దిగబడియున్న గొరిల్లా మూకలను గాలించి తుడిచివేయడమగును" వేర్వేరు దికలనుండి పురోగమించి వెళ్ళిన ప్రభుత్వ సైన్యములు ఆల్బేనియా సరిహద్దు సమీపంలో ఒకదానితో ఒకటి కలుసుకొన గలిగినప్పటికీ శత్రునిర్మూలన కార్యకలాపం ఇంకా పూర్తిఅయినట్లు ఎంచుటకు వీలులేదు. పర్వతములలోఉన్న కనుమలకు రవలు గొరిల్లాలకు ఆల్బేనియాలోకి పారిపోవడానికే, అదను చూసుకొని తిరిగి గ్రీసులోకి ప్రవేశించడానికి బాటలుగా ఉపయోగపడుచున్నవి. ఈ మార్గములను ఏదోఒక ఉపాయాన బంధించివేయడం ఇప్పుడు చేయవలసిన ప్రధాన కర్తవ్యం. అక్కడక్కడా ఇంకా దాగుకొనిఉన్న గొరిల్లా మూకలను నిశ్శేషంగా తుడిచిపెట్టడం ద్వితీయ కర్తవ్యం. ఇవి రెండు నేరవేరితేనేగాని శత్రునిర్మూలనం పూర్తిఅయిందని చెప్పడానికి వీలులేదు. ఉత్తరదిశగా అలియాక్మన్ వంతెనవద్ద గొరిల్లాలకూ ప్రభుత్వ సైన్యాలకూ ఇంకా పోరాటం సాగుచునే ఉన్నది.

పశ్చిమ మాసిడోనియాలో కామినేడిస్ వద్ద 1500 మంది గొరిల్లాలతో గ్రీకు సైన్యములు హోరాహోరీగా పోరాడుచు పెనసలాడుచున్నవి.

జెకోస్లావాకియా నుండి పలాయితులు

లండన్, ఆగస్టు 22: జెకోస్లావాకియా లోకమ్యూనిస్టుల పరిపాలకుల చేతికి చిక్కకుండా అజ్ఞాతవాసంచేస్తున్న అసంఖ్యాక రాజకీయ శరణార్థులను, సరిహద్దు కాపలాదార కళ్లల్లో దుమ్ముచల్లి విదేశాలకు రహస్యంగా పంపివేయడానికి జెకోస్లావాకియా బల్గేరియా సరిహద్దున "మాఫియా" అనే రహస్యసంస్థ ఒకటి అత్యద్భుతంగా కృషిచేయుచున్నది.

ఐక్యరాజ్య కాశ్మీర్ మధ్యవర్తి సంఘం వారి మిలిటరీ పరిశీలకులు ఈ రంగమును దర్శించిననాడే, మొట్టమొదటగా ఈ క్రొత్త ఫిరంగిని శత్రువు ప్రయోగించినట్లూ, పరిశీలకులు ఈ గుండ్లు పడిన తావును, అవి కలిగించిన ఉత్పాతమునుగూడ పరీక్షించినట్లూ తెలియుచున్నది.

తుపాకులు, మోర్టార్లు ప్రేల్చుకుంటూ, ముందుకురా ప్రయత్నించిన శత్రువును ఉరీవద్ద సరియైన సమయంలో మనసేన లెదుర్కొని వెనక్కి తరిమివేసినవి. ఈ సందర్భంలో 3.7 అంగుళాల తుపాకులో 120 గుండ్లను, 90 మోర్టారు బాంబులను శత్రువు ప్రయోగించినాడు. సరిహద్దు రంగంలో కూడ ముందుకురా ప్రయత్నించిన శత్రువు మనసేనలతో తలపడి కాలికి బుద్ధి చెప్పినాడు.

గవర్నర్ జనరల్‌కు మద్రాస్ గవర్నర్ దంపతుల స్వాగతం

గవర్నర్ జనరల్ రాజాజీకి చెన్నపురిస్వాగతం

చెన్నపట్నం, ఆగస్టు 23: భారత గవర్నర్-జనరల్ శ్రీచక్రవర్తి రాజగోపాలాచారి తిరువాన్కూరునుండి బయలుదేరి నేటి మధ్యాహ్నం 12-45 గంటలకు మీనంబాకం విమానాశ్రయములో దిగిరి. చెన్నరాష్ట్ర గవర్నర్ సర్ ఆర్చిబాల్డు నైనతీ సమేతముగా రాజాజీకి స్వాగత మిచ్చిరి.

గవర్నర్‌గారు, రాజాజీని చెన్నరాష్ట్రమంత్రులకు, ఉన్నతోద్యోగులకు పరిచయముచేసిన తదుపరి, చెన్నరాష్ట్ర సైనికాధ్యక్షుడు గవర్నర్ జనరల్‌గారిని సైనికాభివందనమును స్వీకరింపగోరిరి. తిరువాన్‌కూరు ప్రథమ పదాతిదళమువారు, రాయల్ ఇండియన్ ఎయిర్ ఫోర్సువారు సైనికాభివందన మొనర్చిరి. తిరువాంకూరు పదాతి సైన్యపు బ్యాండుదళమువారు 'జనగణమణ' పాడిన తదుపరి, రాజాజీ గవర్నర్‌గారి కారులో గిండీప్రభుత్వభవనమునకు వెళ్లిరి.

రాజాజీకి పరిచయము చేయుటకై మంత్రులను స్పీకరు షణ్ముఖం పిళ్లెగారిని ఉన్నతాధికారులను ఒక శ్రేణిలోను, మిగిలిన వారిని కొద్దిదూరములో మరొక శ్రేణిలోను నిలుచుండునట్లు పోలీసు లేర్పాటు చేసిరి. తమిళనాడు కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ కామరాజ నాడారు, ప్రథమ శ్రేణిలో రాజాజీకి పూలమాలను వేయుటకై నిలబడియుండెను. పూలమాలను వేయుటకు ఉత్తరువును సంపాదించియుండవలసిన దని పోలీసుఆఫీసరునూహించగా, నాడారు విమానాశ్రయము నుంచి జారిపోయిరి. కాని ద్వితీయ శ్రేణిలోని వారు, ఒకరిద్దరు రాజాజీకి భద్రరుమాలలు చెంకీదండలు వేసిరి. కె. కోటిరెడ్డిగారు భార్య తనితర పెద్దలు వచ్చియుండిరి.

కార్పొరేషను సన్మానపత్రం

చెన్నపురి, ఆగస్టు 23: కార్పొరేషను మేయరుగారు ప్రజలతరఫున గవర్నరు జనరలు రాజగోపాలాచారిగారికి ఈ దిగువ సన్మానపత్రమును నేడు సాయంకాలం కార్పొరేషను స్టేడియంలో ఇంగ్లీషులో చదివి, రిపను భవనముల ఆకారము నందున వెండిపెట్టెలోపెట్టి యిచ్చిరి. వెనుకటి బెంగాలు గవర్నరుగ వచ్చినపుడు అరవంలో సన్మానపత్ర మొసంగబడెను. ఆదివారము ఉమ్మడియాడు బంధువులు అందముగ తయారుచేసిరి.

సన్మాన పత్రమునందు యిట్లుగలదు:—

"నిరుడు మీరీ వూరు వచ్చినపుడు బెంగాలు గవర్నరుగ మిమ్ము సన్మానించే భాగ్యం లభించెను. నేడు, మిమ్ము ప్రథమ భారతీయ గవర్నరుజనరలుగా సన్మానించే భాగ్యం కలిగెను. ఈ ఉన్నత పదవి, పొందే గౌరవం మనదేశపు ఒకేదుడుకుల నడ్రాలలో ఎంతో ప్రతిభాశాలియగు రాజనీతివేత్తకుగాని లభించదు.

మీయొక్క విద్యాధికత్వ, ప్రతికాన్నత్యము, స్వధర్మ నిర్వహణమునందు శ్రద్ధ మున్నగు సుగుణసంపదగాంచి కీర్తి కాంతి మిమ్ము వలచినది. మన జాతీయపున

(2-వ పేజీ చూడుడు)

ఐక్యరాజ్య సమితికి నూతన భవనం

న్యూయార్క్, ఆగస్టు 22: ఐక్యరాజ్య సమితి కేంద్రకార్యాలయ భవన నిర్మాణం కొరకు 6 కోట్ల 50 లక్షలడాలర్లను అప్పు నివ్వటానికి అమెరికాప్రభుత్వం అంగీకరించటంచేత, సమితి కార్యాలయోద్యోగులు భవనపు ప్లానులను చాల చురుకుగా పూర్తి చేస్తున్నారు. ఈ భవనం 39 అంతస్తులతో కట్టబడుతుంది. 'ప్రపంచ రాజధాని' అని చెప్పుకోదగిన ఈ భవనపు నిర్మాణం అక్టోబర్ నెలలో ప్రారంభమై 1950 సం. మధ్యభాగం లో పూర్తికాగలదని భావించబడుతున్నది.

అన్నివిధాలా అరబ్ లీగు విధానాన్ని దృఢతరం చేసే ఆలోచన

తమపైపాశ్చాత్యరాజ్యాలప్రాబల్యాన్నివదిలించుకొని తీరాలని రాజకీయసంఘ సంకల్పం

డెమాస్కస్, ఆగస్టు 22: అరబ్ లీగు రాజకీయ సంఘం అచిరకాలంలోనే సమావేశం అగుననీ, లీగు విధానంలో బైలుపడ్డ లోటుపాట్లను దౌర్బల్యములను సవరించి లీగును దృఢతరమైన పునాదిపై ప్రతిష్ఠించుటకు ఈ సమావేశంలో ప్రయత్నం జరుగునని, తెలియుచున్నది.

సెప్టెంబర్‌లో పారిస్‌లో జరుగనున్న ఐక్యరాజ్యసమితి జనరలు అసెంబ్లీ సమావేశములలో అరబ్ దేశములు వివిధసమస్యలపై ఏ స్వరాన్ని అవలంబించవలసిందీ రాజకీయ సంఘం ఈ సమావేశంలో చర్చించి మార్గం నిర్దేశించగలదని తెలియుచున్నది. అరబ్ ప్రభుత్వములు పాలస్తీనా విషయంలో ఇంతవరకూ అనుసరించుచూ వచ్చిన విధానం స్వకీయ ప్రజలలో అసార్థమైన అసంతృప్తినీ అశాంతినీ రేకెత్తించినవి. అరబ్ దేశములన్నీ ఈ పూర్వపు లోటుపాట్లను సవరించుకొని ఏకత్రాటిమీద నడువవలెనని హృదయపూర్వకంగా ఇప్పుడు ప్రయత్నించుచున్నవని వినికిడి.

అరబ్ లీగు రాజకీయంగానూ సైనికంగానూ ఇంకా సన్నిహితంగా దృఢతరంగా సంఘటితపరచవలెనని అరబ్ నాయకులు యోచించుచున్నారు. కలిసిరాని అరబ్ దేశములను లీగునుండి బహిష్కరించవలెననికూడా కొంతమంది పట్టుదలగా ఉన్నారు.

అరబ్ లీగు దేశములపై పాశ్చాత్య దేశాలకు గల ఆర్థిక రాజకీయ ప్రాబల్యమును ఎలాగైనా విదిలించి పారవేసి, లీగుకు ఒక స్వతంత్ర విధానమును అనుసరించుటకు అవకాశం కల్పించవలెను; ఇది ఎలా సాధ్యపడుతుంది అన్నదే అరబ్ నాయకులను ఇప్పుడు కలతపెట్టుచున్న ప్రధాన సమస్య.

గత మార్చి నెలలో, పాలస్తీనా స్థితిగతులు ఉపద్రవకరంగా పరిణమించుచున్న తొలి రోజులలో, అరబ్‌లీగు కౌన్సిలు రహస్యంగా సమావేశమై మధ్యప్రాచ్యంలోని చమురుయొక్క భవిష్యత్తునురించి ఒక ప్రధానమైన తీర్మానమును కావించియుండెను, అరబ్ లీగు దేశములు విదేశపెట్టుబడి దారులకు కొత్త బావులను తవ్వుకొనుటకుగాని, నూనె గొట్టాలు పాడిగించుకొనడానికి గాని ఇక ఎంతమాత్రమూ అవకాశం ఇవ్వకూడదని ఈ తీర్మానంలో ఉద్ఘాటించబడెను. తీర్మానమును అరబ్ ప్రతినిధులందరూ ఏకగ్రీవంగా ఆమోదించియుండిరి. ఆ గడ్డులకు, యాజమానులపై సానుభూతిగల బ్రిటిష్ అమెరికన్ కార్పొరేషనులను లొంగదీసుకొనుటకు, ఈ తీర్మానం కన్న శక్తివంతమైన ఆయుధం ఇంకొకటిలేదు. అరబ్బులు అవసరాలిచేతగా ఈ ఆయుధమును అప్పుడప్పుడు ఒకరితో నుండి మరొకరిపుపలిపించుచునే ఉన్నారు.

చకోరీ రంగంలో భారీఫిరంగుల ద్వారా 80 పౌన్లగుండ్ల కాల్పులు

శత్రువులు ప్రయోగించగా ఈ గుండుపడిన స్థలాన్ని కాశ్మీర్ కమిషన్‌నిపుణులుపరిశీలించారు

శ్రీనగర్, ఆగస్టు 22: ఉరీ-చకోరీ రంగంలో శత్రువులు మహాశక్తివంతమైన నూత్నమారణాయుధములను భారతసేనలపై ప్రయోగించుచున్నట్లు వార్తలు తెలుపుచున్నవి. 10½ మైళ్ళదూరంవరకూ దెబ్బకొట్టగల 5.5 అంగుళాల ఫీల్డియమ్ ఫిరంగులలో, 80 పౌనుల బరువుగల గుండ్లను ఉరీకి పడమరగావున్న భారత అగ్రదుర్భేద్యస్థానాలపై శత్రువు ప్రయోగించినట్లు తెలియుచున్నది.

ఐక్యరాజ్య కాశ్మీర్ మధ్యవర్తి సంఘం వారి మిలిటరీ పరిశీలకులు ఈ రంగమును దర్శించిననాడే, మొట్టమొదటగా ఈ క్రొత్త ఫిరంగిని శత్రువు ప్రయోగించినట్లూ, పరిశీలకులు ఈ గుండ్లు పడిన తావును, అవి కలిగించిన ఉత్పాతమునుగూడ పరీక్షించినట్లూ తెలియుచున్నది.

తుపాకులు, మోర్టార్లు ప్రేల్చుకుంటూ, ముందుకురా ప్రయత్నించిన శత్రువును ఉరీవద్ద సరియైన సమయంలో మనసేన లెదుర్కొని వెనక్కి తరిమివేసినవి. ఈ సందర్భంలో 3.7 అంగుళాల తుపాకులో 120 గుండ్లను, 90 మోర్టారు బాంబులను శత్రువు ప్రయోగించినాడు. సరిహద్దు రంగంలో కూడ ముందుకురా ప్రయత్నించిన శత్రువు మనసేనలతో తలపడి కాలికి బుద్ధి చెప్పినాడు.

గంటల పంచాంగం

సర్వధారి సం॥ శ్రావణ శు॥ చవితి
1948 సం॥ ఆగస్టు 24 మంగళవారం
మం॥ చవితి ప 8-13 తెల్ల ప 4-52 కు.
బ పంచమి ఆగస్టు 25 బుధవారం
మం॥ పంచమి ప 10 8 అశ్వి సా 7-6 వర్జ్యం 2-44 ల 4-28 కు.

ఆంధ్రపత్రిక
సర్వధారి సం॥ శ్రావణ శు॥ చవితి
మంగళవారం

కార్యాచరణ తక్షణావసరము

గ్రామసీమలందు అహింసాత్మక ఆర్థిక విప్లవమును సాధించుటే తమ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూమంత్రి కళా వెంకట్రావు గారు రాష్ట్రమందలి భూమి అమరకపు విధానమును సంస్కరించుటకు తాము అవలంబించ్చదలచిన పద్ధతుల వివరించుచు ప్రకటించి యుండిరి. లక్ష్యము ఉదాత్తమైనదే. కాని ఆ లక్ష్యసిద్ధికి ఇప్పటివరకు వారు అనుసరించుచు వచ్చిన పద్ధతులుమాత్రము అంత హర్షింపతగినవి కావని చెప్పక తప్పదు. ఆ గమ్యస్థానమును చేరుటకు వారికి నిర్దుష్టమైన మార్గములు కన్పించి యుండ లేదనికూడ గత సంవత్సరముగ వారనుసరించుచుండిన విధానములె స్పష్టము చేయుచున్నవి. తాము తాబేలు జాగ్రత్తతో కుందేలునడక నడిచెదమని తమ విధానమును సమర్థించుకొనుచు రాష్ట్ర శాసనసభయందు వెల్లడించిరి. ఆచరణలో మాత్రము తాబేలునడక, కుందేలు జాగ్రత్తగోచరించుచున్నది. భూమి అమరకపు విధానమును సంస్కరించునపుడు "పరుగెత్తి పాలు త్రాగుటకంటె నిలుచుని నీరు త్రాగుటమేలు" అని రెవెన్యూ మంత్రి గ్రహింపవలెనని శాసన సభయందును, ఇతర త్రావు కూడ వారికి సూచింపబడెను. కాని వారు ఒక జెబ్బతో రెండు పక్షులను కొట్టదలచి పరిస్థితులు విషమ పరిణామము పొందుటకు దోహదము చేసిరి.

వారు సాధింపదలచిన అహింసాత్మకవిప్లవము వారు నిర్ణయించుకొనిన మార్గమును అనుసరించుట ద్వారా సాధ్యము గాదని క్రమముగ స్పష్టమగుచున్నది. ఏవర్గ ఉద్ధరణకు తాము కంకణము కట్టుకొని శాసనములు చేయ నుద్యమించిరో ఆవర్గ ప్రతినిధులే రెవెన్యూమంత్రిగారి పద్ధతులు "రాష్ట్రము లోని వివిధ ప్రాంతములలో భూములనుండి రైతులను వెళ్లగొట్టుట అందువలన ఉభయులకు సంఘర్షణలు పెరిగి అనేక కల్లోలములకు, దావానలకు దారితీయుచున్నవ"ని విమర్శించిరి. అట్టి కల్లోలప్రజ్వలనకు వ్యాప్తికి వీరును తమ శక్తికొద్ది సహాయము చేయుచుండిరి. గత వారము చెన్నపట్టణమున జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్, రైతు, జమీందార్ రైతుసంఘముల కార్యవర్గముల సంయుక్త సమావేశము చేసిన తీర్మానమే ఇందుకు నిదర్శనము. తాము ఆక్రమించుకొని, తమ ఆక్రమణలోనున్న భూములనుండి రైతులు ఎవ్వరు తొలగరాదని ఆజ్ఞాపించుచు "ముందు మూచి ఎంబోలు తీసి క్రమబద్ధీకరణతో ఆందోళన చేయవలెను." అని ఈ తీర్మానము హెచ్చరించుచున్నది. రెవెన్యూ మంత్రిగారి "అహింసాత్మక విప్లవము" మూపులకు ఎంత నిరపాయకరమైనదిగ కన్పించెనో ఈ తీర్మానము కూడ అంత నిరపాయకరమైనదిగనే కన్పింపవచ్చును. కాని రెవెన్యూ మంత్రిగారా "లక్ష్య ప్రకటన" చేసిన తరువాత గ్రామములందు ప్రబలిన అశాంతి, ఒక వర్గము మరొకవర్గమువారిపై జరుపుచుండిన దౌర్జన్యచర్యలు, ద్వేషమంతట ఏర్పడిన అస్థిరపరిస్థితులు గమనించిన ఇట్టి ప్రకటనల, ఇట్టి తీర్మానముల పర్యవసాన మెట్లుండునో స్పష్టము కాగలదు.

1938 వ సంవత్సరమున మునగాల జమీందారీలో రాష్ట్ర రైతు సంఘ అధ్వర్యమున ఇంచుమించుగ ఇట్టి తీర్మానాను సారమే ప్రారంభమైన దౌర్జన్య ఉద్యమము ఈ సందర్భమున స్ఫురణకు రాకతప్పదు. ఉద్యమమును ప్రారంభింపకలిగినవారు ఉద్యమమును అదుపునందు ఉంచలేక పోయిరి. 1946 వ సంవత్సరములో రాష్ట్రమున తిరిగి కాంగ్రెస్ మంత్రివర్గ మేర్పడినది. మొదట రాష్ట్రమందంతట పరిస్థితులు ఇంచుమించు ఇదేవిధముగ నుండుచున్నవి. మామూలు రైత్వారీప్రాంతములందు కూడ కౌలుదారులు కట్టుబడి చెల్లింపని పరిస్థితి ఏర్పడెను. ఇక జమీందారీ, ఈనాందారీ గ్రామములందలి పరిస్థితుల ప్రత్యేకించి వివరింప బనిలేదు. కేంద్ర ప్రభుత్వపు కంట్రోలు విధింపు, తొలగింపు విధానములవలన సమస్యలు పరిష్కారముగాక క్లిష్టమగుచు, పరిస్థితులు చక్కబడక, విషమించుచువచ్చెనో, అదే విధముగ రెవెన్యూమంత్రి ఈనాముల విషయమున అనుసరించుచు వచ్చిన విధానమూ పరిస్థితుల మరీ విషమింపజేసెను. గత జనవరిలో జమీందారీ రద్దుబిల్లునుండి ఈనాముల మినహాయింపమని సూచింపగ, వీలుగాదనిరి. తరువాత రెండు మాసములకు తిరిగి అట్టిసూచననె చేయగ, ఈ విషయమై తాము ఎంతో ముందుకు సాగిపోతిమని, ఇంక వెనుకడుగు వేయుట సాధ్యము గాదని చెప్పిరి. మొదట వీలుగానిది, తరువాత సాధ్యముగానిది ఇప్పుడు సంభవమైనది! ఆలస్యము గనైనను, తమ విధానమునందలి "అధర్మమును, అన్యాయమును" గ్రహించి ప్రజాభిప్రాయమునకు తల ఒగ్గినందుకు రెవెన్యూ మంత్రి అభినందనీయుడే. కాని వీరి బాధ్యత, ఇంతటితో తీరలేదు. ఈనాములను చేర్చుటలో ఎదుర్కొన్న ప్రతిఘటన, సమస్యలను మించిన సమస్యలను ప్రతిఘటనను వీరు ఎదుర్కొనవలసి యున్నది. కాంగ్రెస్, రైతు, జమీందార్ రైతు సంఘ కార్యవర్గముల సంయుక్త సమావేశ తీర్మానమే వీరికి రాగల ప్రమాదమును సూచించుచు కర్తవ్యమును బోధించుచున్నది. గ్రామ సీమలందు "అహింసాత్మక విప్లవ సాధన" ఎట్లున్నను అరాచకము అశాంతి ప్రబలకుండ చూచుటకు ప్రస్తుతపు ఆర్థికవ్యవస్థ దౌర్జన్య పద్ధతులద్వారా తారుమారు చేయబడకుండ చూచుటకు ప్రభుత్వము కట్టుదిట్టములు చేయవలసి యుండును. ఇందుకు ప్రాతిపదిక చర్యగ ప్రస్తుతపు జమీందారీ రద్దుబిల్లుకు ఉపక్రమణికగ జరిగిన కౌలుదారుల రక్షణ, శిస్తు తగ్గింపు శాసనములు సంస్కరింప బడవలెను. ఈ మార్పులు ఆలోచించదమని రెవెన్యూమంత్రి శాసనసభ కాంగ్రెస్ పక్ష సమావేశము నందు హామీ ఇచ్చినట్లు తెలియుచున్నది. ప్రస్తుత శాసనరము హామీ ప్రకటనలు, వాగ్దానములు కానని, తక్షణ కార్యాచరణ అని రెవెన్యూమంత్రి రాష్ట్ర ప్రభుత్వము గుర్తింపవలసి యున్నది.

భాషారాష్ట్ర విచారణ సంఘ ప్రశ్నావళి

రాష్ట్రప్రభుత్వ సమాధానముల గురించి విమర్శ

మదరాసు, ఆగస్టు 23: ఆంధ్ర పరిహద్దు సంఘంవారి అధ్వర్యాన శ్రీ బులుసు సాంబమూర్తిగారి అధ్యక్షతను నిన్న సాయంకాలం సన్‌తిదేవుటరులో ఆంధ్రనాయకుల సమావేశం జరిగినది. ఆంధ్ర మహాసభ తరఫున కార్యాధ్యక్షులుగా పి సత్యోత్తమరావుగారు, రాష్ట్ర కాంగ్రెసు తరుఫున కం. ఓబులరెడ్డిగారు, సత్రసాల బంకట్రావుగారు సుందరరావునాయుడు బలగం సుబ్రహ్మణ్యనాయుడు, సుబ్బయ్యనాయుడు, వ. దామోదరరావు డా॥ తిరుమలరావు బి. ఎస్. శర్మగార్లు మున్నగువారు హాజరయ్యిరి.

భాషారాష్ట్ర విచారణ సంఘ ప్రశ్నావళికి రాష్ట్ర ప్రభుత్వంవారు పంపిన సమాధానములలో మదరాసును ప్రత్యేక రాష్ట్రముగ యేర్పరుచరాదని ప్రాసినట్లు కొన్ని పత్రికలలో ప్రచురింపబడిన వార్తను పరిహద్దు సంఘంవారు గమనించిరనియు, యిది పక్షపాతయుతముగ నున్నదని నిరసించుచును భాషారాష్ట్ర సంఘంవారు యీ సూచనను సరకుగొనక యిప్పటి ఎట్టి అభిప్రాయము నేర్పరచు కొనరాదని కోరుచు ఆంధ్ర పరిహద్దు సంఘంవారు తీర్మానించుచున్నారు.

అనివరకు కార్యవర్గంవారు తయారు చేసిన భాషారాష్ట్రసంఘ ప్రశ్నావళికి సమాధానములను, ఆంధ్రరాష్ట్రంకీర్యపున యీ సభవారు ఆమోదించిరి.

చైనా కమ్యూనిస్టుల ముట్టడి సన్నాహం

పాంటంగ్ రాజధానిపై దాడికి ఏర్పాట్లు

నాంకింగ్, ఆగస్టు 22: చైనా కమ్యూనిస్టు సైన్యములు పాంటంగ్ రాష్ట్ర రాజధాని అయిన టక్సినాన్‌పై దండయాత్ర సాగించుటకు పూర్వసన్నాహముగా వ్యూహములను ఏర్పాటుచేసుకొనుచున్నవి. ట్సినాన్ ఒక ప్రధాన రైల్వేకేంద్రం. ఉత్తర ఆకాశ్వేయండి పశ్చిమ దక్షిణ పాంటంగ్ ప్రాంతములోకి కమ్యూనిస్టులు చొచ్చుకొని వస్తుటకు ప్రయత్నించుచున్నారు.

పాన్ దంబియాత్రలో ప్రభుత్వ సైన్యములు గడచిన 24 గంటలలోనూ చాలా మారం పురోగమించినది. మంచూరియాలో కమ్యూనిస్టు సేనాని తన సైనిక వ్యూహములను కొత్తపద్ధతిగా మార్చుచున్నాడు. హులుటాకో లేవులో అదనపు ప్రభుత్వ సైనికబలగములు అనుక్షణము దగుతున్నవి. అమెరికన్ల చేతులలో శిక్షణ పొందిన ప్రభుత్వ సైన్యములు ఇక్కడ ప్రథమ పర్యాయంగా పోరాటంలోకి దిగుతవని ఇటీవల ప్రకటితమైన వార్తలు ఇంకా గ్రహింపలేదు.

చైనా విద్యార్థుల విద్రోహ చర్యలు

చాంగ్‌కైషేక్ కఠినవిధానం

నాంకింగ్, ఆగస్టు 22: కమ్యూనిస్టుల ప్రాబల్యమునకు లోబడి తప్పుదోవ పట్టుతున్న విద్యార్థులను నిగ్రహించుటకు, అట్టివారి విశేషద్రోహచర్యలను అరికట్టుటకు, చీనా అధ్యక్షుడు చాంగ్‌కైషేక్ నేడు అనేక కొత్త నియమములను నిబంధనలను జారీచేసెను.

విద్యార్థులలో జాగ్రత్తయును ప్రేరేపించి ప్రభుత్వంతో "స్వాతంత్ర్యరంగంలో" యుద్ధం సాగించుచున్న కమ్యూనిస్టుల ఆటను కట్టించక తప్పదని చాంగ్‌కైషేక్ చెప్పెను.

నూతన ద్రవ్యమానము ప్రస్తుత ఆర్థిక ఇక్కట్లనుండి ప్రజలను ఒప్పుకుంటూ తరింపజేయగలదని రొంగ వ్యాపారస్థులు జెన్జీ వ్యాపారస్థులు దేశ శ్రేయస్సులుగా పరిగణించుచున్నారని చాంగ్‌కైషేక్ పక్కాగా చెప్పెను.

సమ్మెలవల్ల సగం పని తగ్గింది.

ఇంకేమీ ప్రభుత్వ రైల్వేలందు 1948 మొదటి అర్ధసంవత్సరంలో అన్యాయమును కార్మికుల సమ్మెల వల్ల 50% పంకు పని తగ్గిపోయిందనియూ 310,000 నుంచి ఒక రోజు చేయవలసిన పని పోయిందనీ అధికారులు ప్రకటించిరి.

నైజాంలకు సహాయిస్తూ సాహసించిన పలితం

ఇద్దరు ముస్లింప్రముఖుల అరెస్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 23: భారతయూనియన్‌చేరి సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వమును నెలకొల్పవలసినదిగా, సలహా నొసంగుచూ, యిటీవల ఒక ప్రకటన పత్రంపై సంతకంచేసినవారిలో నవాబ్ మన్సూర్ జంగ్, మీర్ అఖ్తర్ అలీ అను యిరువురిని, ఆదివారంనాడు, నిజాం ప్రభుత్వం అరెస్టుచేసి, హైదరాబాద్ రక్షణచట్టంక్రింద నిర్బంధించినట్లు యిక్కడకు చేరిన సమాచారమునుబట్టి తెలియుచున్నది. ప్రకటనపై సంతకంపెట్టిన వారిలో యెవరైన పెన్షన్‌దారులున్నవారి పెన్షన్లు రద్దుచేయవలసినదనిగూడా నైజాం ప్రభుత్వం ఉత్తర్వు లిచ్చినట్లు తెలియుచున్నది.

ఇత్తెహాద్ ముస్లిమీన్‌లకు వ్యతిరేకంగా ప్రచారంచేయుట కొనసాగించేటట్లయిన "ఇత్రోజ్" సంపాదకునికిపట్టినగతే మీకు పడుతుందని, ముస్లిం పత్రికా సంపాదకులకు బెదిరింపులు వచ్చుచున్నవి. ఇత్రోజ్ సంపాదకుని హత్యావార్తవేరే ప్రకటింపబడెను.

లాడక్‌లో 500 బౌద్ధమతస్తుల హత్య

కాశ్మీర్ యుద్ధంలోదుండగిళ్ల బీభత్సచర్యలు

శ్రీనగర్, ఆగస్టు 22: దుంజగీంద్ర చేతిలోనున్న లాడఖ్ జిల్లా భాగములో ఇటీవల పాకిస్థాన్ సైనిక సహాయంతో జరుగుచున్న లూటీలు గృహదహనాల సందర్భంలో జిల్లాలోని పెద్ద బౌద్ధ మఠములలో ఒకటియైన గాన్‌స్కర్ పదం అధిపతి (లామా) దుంజగీంద్రచేత దారుణముగా హత్య చేయబడినట్లు అ. ప్రె. విలేఖరి తెలుపుచున్నాడు. కార్గిల్‌లో ఉన్న దుంజగీంద్ర ప్రధాన కార్యాలయమునకు లామా కొనిపోబడి, అక్కడ అతడు శత్రువులు ఎంతో బలవంతం చేసినా లొంగనందున కాల్చి చంపివేయబడెనట. ఇంతవరకూ ఈ విధంగా 500 మంది బౌద్ధులు వధింపబడిరి. వేలకొలది క్రిస్టియన్లు, బౌద్ధులు కత్తి బెదరింపుతో ఇస్లామీకరింపబడిరి. వందల కొలది బౌద్ధ మఠములు, అమూల్యమైన బుద్ధుని గ్రహములు ధ్వంసము చేయబడెను.

కాశ్మీర్ ప్రజలకు భారత సైనిక వైద్యుల సేవ

శ్రీనగర్, ఆగస్టు 22: కాశ్మీర్ సేవలకు వైద్య సహాయంచేసే భారత సైనిక వైద్య సంఘంవారు అగ్ర రంగములలో అనేక వైద్యశాలల నేర్పరచి సేవలకే కాక మామూలు ప్రజలకు గూడ విరివిగా వైద్యసహాయం చేయుచున్నట్లు తెలియుచున్నది.

కాశ్మీర్ కమిషన్ దీర్ఘసమాలోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 22: కాశ్మీర్ కమిషన్ సభ్యులు ఈ సాయంత్రం మూడు గంటలసేపు సమావేశమైనారు.

సర్. జఫ్రుల్లాఖాన్

కరాచీ, ఆగస్టు 23: ఐక్యరాజ్యసమితి పారిస్ సమావేశమునకు, పాకిస్థాన్ ప్రతినిధివర్గనాయకుడు సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ వెళ్లెను.

పాకిస్థాన్‌లో ఇండియా డిప్యూటీ హైకమిషనర్

ఢాక్కా, ఆగస్టు 22: పాటా హైకోర్టు మాజీ న్యాయమూర్తి డా॥ పి. కె. సేన్ (భారత రాజ్యాంగ పరిషత్తు సభ్యులు కూడా) పాకిస్థానులో ఇండియా ప్రభుత్వ డిప్యూటీ హైకమిషనర్‌గా త్వరలోనే అధికారం స్వీకరించబోతున్నారని తెలుస్తున్నది. వీరి కార్యాలయం ఢాక్కాలో వుంటుంది.

ఆహారదాన్యాల రవాణాకు బ్రిటిష్ నౌకలు

లండన్, ఆగస్టు 22: వాణిజ్య నౌకలు లేక పోతే జీలోనే, అమెరికా నుండి భారతదేశంలోని లేవుపట్టణాలకు ఆహారధాన్యాల రవాణా చేసేనిమిత్తం భారత ప్రభుత్వం అయిదు బ్రిటిషు నౌకలను అద్దెకు తీసుకున్నది. ఈ నౌకలు ఆస్ట్రేలియానుండి ఆహారధాన్యాలను బ్రిటనుకుకూడా రవాణాచేస్తాయి. (గ్లోబ్)

చైనాకు 15 వేల అమెరికా డాలర్లు

వాషింగ్టన్, ఆగస్టు 22: సాంకేతిక వైజ్ఞానిక ఆవశ్యకములకింద ఖర్చుపెట్టుటకును అమెరికా గవర్నమెంటు 15 వేల డాలర్లను చైనాకు మంజూరు చేసిందని నేడిక్కడ ప్రకటింప బడినది.

ప్రాంతీయ రక్షణ సైన్యపుబిల్లు

భారత శాసనసభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 23: ఇండియా రక్షణ మంత్రి సర్దార్ బల్దేవ్ సింగ్, ప్రాంతీయ రక్షణ సైన్యమును నిర్మించుటానికై ఒక బిల్లును ఈ వేళ భారతశాసన సభలో ప్రతిపాదించినాడు. ఈ బిల్లు ననుసరించి ప్రాంతీయ రక్షణసైన్యాలు (టెరిటోరియల్ ఫోర్సెస్) ఈ కింది కర్తవ్యాలను నెరవేర్చవలసి ఉంటుంది: (1) దేశరక్షణలో స్థాయిసైన్యానికి తోడ్పడుతూ, అవసరస్థితి యేర్పడినప్పుడు స్థాయి సైన్యానికి కావలసిన అంగబలాన్ని సమకూర్చుటం (2) ప్రమాద పరిస్థితులలో దేశంలో అంతరంగిక రక్షణను కొనసాగించుటం (3) తీర ప్రాంతాల రక్షణ, విమాన వ్యతిరేక రక్షణలను చేయుటం. (4) భారత యువజనులకు ఆత్మరక్షణా సామర్థ్యాన్ని అలవరిచి శిక్షణ నివ్వటం.

ఇతర బిల్లులు

బొంబాయిరాష్ట్ర శాంతిరక్షణ చట్టాన్ని కేంద్రప్రభుత్వపాలన కిందనున్న ఢిల్లీ రాష్ట్రంలో అమలుజరుపుకున్నందువల్ల, ఆ చట్టంలో కొన్ని సవరణలను చేస్తూ హోంమంత్రి సర్దార్ పటేల్ ఒక బిల్లును ఈ వేళ సభ ప్రతిపాదించినాడు. ఇంతకు ముందున్న ఆర్డినెన్సును శాసనంగా చేయటమే దీని ఉద్దేశ్యం.

ఆస్తులను ఇతరులకు విక్రయించేముందు దానిమీద చెల్లించవలసిన పన్నులనన్నిటినీ సొంతదారులే చెల్లించవలెనని ఆర్థికమంత్రి (తాత్కాలిక) కె. సి. నియోగిగారు ఒక బిల్లును ప్రతిపాదించినాడు. దీనివలన ఇండియాలో ఆస్తులను అమ్ముకుని సొంతదారులు ఇతర ప్రాంతాలకు జల్లంటంల్ల సట్టమేమీ రాకుండా ఉంటుంది.

గాంధీ హత్యకేసు విచారణ

మదనలాలు దాఖలుచేసిన వాజ్మూలము

లాలుఖిల్లా, ఢిల్లీ ఆగస్టు 23: గాంధి హత్యకేసులో ముద్దాయి యగు మదనలాలు నేడొక వాజ్మూలమును యీక్రిందిరీతిగా దాఖలుచేసెను.

"నేను ఏరాజకీయపార్టీకిన్ని చెందినవాడనుకాను. నేను కొందరికిగల దృష్టితోనే యావత్తుస్వవ్యవహారమునుపరిశీలించుచుంని. టి 1948 జనవరి 20 తేదీని నేను జరిపిన చర్యకు ఒక్కటే ఉద్దేశముకలదు. కొందరికుల మెంబను జాతిజనకుని చెవికెక్కునట్లుగా చేయవలెననియే.

మదనలాలు దాఖలుచేసిన వాజ్మూలమును దాఖలుచేయుట కిది సరియైన సమయము కాదనియు కోర్టువారు దానిని దాఖలుచేయ నిష్వారాదనియు లిఖ్ ప్రాసిక్యూషను వకీలు సి. కె. దప్తారుగారు ఆక్షేపించుచు వాదించిరి.

ఈ వాజ్మూలమును కోర్టువారు స్వీకరించవచ్చునా లేదా యను విషయమై కోర్టువారు నిర్ణయము తర్వాతచేయగలరనియు, ప్రస్తుతముదానిని దస్త్రములోచేర్చి యుండవలసినదనియు న్యాయమూర్తి చెప్పెను.

సి. పి. హోంమంత్రి ఢిల్లీ ప్రయాణం

నాగపూరు, ఆగస్టు 22: సి.పి. హైదరాబాదు సరిహద్దు పరిస్థితులను గూర్చి సర్దార్ పటేల్‌తో చర్చించడానికి సి. పి. రాష్ట్ర హోంశాఖా మంత్రి పండిట్ డి. పి. మిశ్ర, రాష్ట్రప్రభుత్వ ముఖ్య కార్యదర్శితోకలిసి నేటి మధ్యాహ్నం విమానంలో ఢిల్లీకి వెళ్లినాడు. ఆగస్టు 24వ తేదీకి ఆయన తిరిగి నాగపూరుకు రాగలడు.

భారత ప్రతినిధి విమర్శకు దక్షిణఆఫ్రికాప్రతినిధి వౌనం

జెనీవా, ఆగస్టు 22: దక్షిణ ఆఫ్రికా భూమిద విధించిన వాణిజ్య ఆంక్షలను తొలగించేది లేదని, జెనీవా వాణిజ్యసమావేశంలో భారతీయప్రతినిధి చేసిన దృష్టి ప్రకటనపై దక్షిణ ఆఫ్రికా ప్రతినిధి డా॥ ఎ. జె. నార్వల్ నేడు వ్యాఖ్యానము చేయుటకు నిరాకరించెను.

యమునానది వరదలు

న్యూఢిల్లీ, ఆగస్టు 22: గత 24 గంటలలో నగరంలోనూ, పరిసరాలలోనూ ఏకధారగా వర్షం కురిసినందున ఇదివరకే వరదలలోనున్న యమునానది ఇంకా పైకి పొంగుచున్నది. ఇదివరకే నదిలో నీటిమట్టం ఇప్పటివరకూ ప్రమాదస్థితికి రాలేదు.

రాయలసీమ మహాసభ బళ్లారిలో

కార్యవర్గ సమావేశము

రాయలసీమ మహాసభ కార్యవర్గ సమావేశము ఆగస్టు 28 నాడు బళ్లారిలో శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతన జరుగును.

ఒర్మా తిరుగుబాటు దారుల తరిమివేత

ప్రభుత్వసేనల విజృంభణ

రంగూన్, ఆగస్టు 22: రాజధానికి ఎదురుగా, రంగూన్ నదికి ఆవలి ఒడ్డున ఉన్న ఒక గ్రామంవద్ద (సిరియమ్ నూసెడిపోకు సమీపంలో) బర్మా ప్రభుత్వ సైన్యములు తిరుగుబాటు దారుల దాడిని తిప్పికొట్టిన వని బర్మా ప్రభుత్వము నేడొక ప్రకటన కావించెను. రంగూన్‌కు పశ్చిమ దక్షిణంగా 65 మైళ్ళ దూరంలో ఉన్న మూల్మీన్‌గియున్‌ను ప్రభుత్వ సైన్యములు పునరాక్రమించుకొన్నవి. 100 మంది తిరుగుబాటుదార్లు ప్రభుత్వ సైన్యములు చేజిక్కిరి. రాజధానికి ఉత్తరంగా 190 మైళ్ళ దూరంలో ఉన్న ఆలన్మియో అనే ఇంకో చిన్న పట్నంకూడా బర్మాసేనల వైవశం అయినది. డెల్టా ప్రాంతంలో అనేక చోట్ల తిరుగుబాటు దారులకు పైనికులకు సంఘర్షణలు జరుగుచున్నవి. అరాకాన్‌లోని రామ్రీ దీవికి అదనపు సైనిక బలగము ఉరికించ బడుచున్నవి.

పాలస్తీనా సమస్య

సమితి పారిస్ సమావేశంలో పరిష్కరింపబడునని ఆశాభావం

హైఫా, ఆగస్టు 23: సెప్టెంబర్ 20 వ తేదీన పారిస్‌లో సమావేశమగుచున్న ఐక్యరాజ్య సమితి, పాలస్తీనా సమస్యకు పరిష్కారమును సాధించవచ్చును అని సమితి మధ్యవర్తి బెర్నాడోట్ సిబ్బందిలో ప్రధానోద్యోగియైన మేజర్ జనరల్ లీజ్ రుండ్ స్ట్రామ్ కడచినరాత్రి యిక్కడ ప్రసంగ నిమిత్తమై వెళ్లడించెను. పాలస్తీనా పరిస్థితిని గురించి, దాని పరిష్కారమార్గమును గురించి బెర్నాడోట్ లేక ప్రతిపాదనలను పారిస్ సమావేశములో ఐక్యరాజ్య సమితికి ప్రతిపాదించునని సమితి నిర్ణయం తేలేవరకూ పాలస్తీనాలో యుద్ధ విరమణ అమలునందుండవలసినదేనని రుండ్ స్ట్రామ్ తెలిపెను. ఐక్యరాజ్య సమితి-పాలస్తీనా యుద్ధ విరమణ సంఘ ఆధిపత్యము, సామర్థ్యము రోజు, రోజూ దృఢతర మగుచున్నదని, యీయన చెప్పెను.

ట్రాన్స్ జోర్డాన్‌తో ఒడంబడిక కుదురుటచే, రోజూ, ఒక్కొక్కప్పుడు కొన్నాయ్ జర్రూసలెంకు వచ్చిపోవును.

మార్షల్ టిటోపై హంగేరియన్ పత్రికల విసురు

బెల్‌గ్రేడ్, ఆగస్టు 23: యుగోస్లావియాను పాలించుచున్న మార్షల్ టిటో ప్రభుత్వమును, ఆదివారం సాయంత్రం వెలువడే హంగేరియన్ పత్రికలు చాలా నిశితంగా విమర్శించినవి. యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ సభ్యులు అసంఖ్యాకులుగా పార్టీనుండి తరిమివేయబడుచున్నారని, విశ్వవిద్యాలయములోని విద్యార్థులను, సైనికోద్యోగులను, అరెస్టుచేయుట జరుగుచున్నదని, హిట్లర్‌వలె మార్షల్ టిటో స్వోత్రి పాకము యిదివరకుకన్నా హెచ్చయినదనీ, యుగెహెరెక్ అనే పత్రిక వ్రాసెను. వచ్చేవారం కొమిన్‌ఫారమ్ సమీకులో, కనివిని ఎరుగని గొప్పవార్తలు ప్రచురితమగుననినూగా యీ పత్రిక తెలిపెను.

వ్యవసాయశాఖా ఉద్యోగులు, ఆర్థిక వ్యవహారములకు సంబంధించిన రహస్య సమాచారమును ఏదోఒక పరాయిదేశమునకు తెల్పుచున్నారనే నెపముపై, వారిలో గూడా చాలామంది అరెస్టుచేయబడిరని ఒక పత్రిక వ్రాసెను.

ఫ్రాంకో హత్యకు కుట్ర

లండన్, ఆగస్టు 22: జనరల్ ఫ్రాంకో వేసవికాలంలో గెలీషియాలోని రాజభవనమునకు పోయినప్పుడు ఆయనను హత్య చేయుటకై జరిగినకుట్రను స్పానిష్ పోలీసులు కనుగొన్నారు. ఆయుధములు, ప్రభుత్వ వ్యతిరేక కరపత్రములు దొరికినవనీ, అరవైమంది కమ్యూనిస్టులు అరెస్టుచేయబడిరనీ మాడ్రిడ్‌నుండి వచ్చినవార్తలు తెలుపుచున్నవి. కొలదికాలంక్రితం కొందరు ఫ్రాన్సునుండి వచ్చినట్లుకూడా ప్రకటింప బడింది. —గ్లోబ్

నైజాము ఏజంటు జనరలు విందు

ఢిల్లీ, ఆగస్టు 22: ఢిల్లీలో వున్నటువంటి నైజాము ఏజంటు జనరలు యస్. యం. ఏ. రజ్వీగారు నేటి సాయంకాలము ఢిల్లీలో ఒక విందు చేసిరి. ఈ విందుకు పెద్ద ప్రభుత్వోద్యోగులను, యితర దేశములు రాయబార కార్యాలయాల ప్రముఖులను పిల్చిరి.

పోలీసు ఇన్‌స్పెక్టరు భార్య హత్యకేసు

సెషన్సు విచారణ ప్రారంభం

చెన్నపట్నం, ఆగస్టు 23: గత జనవరి 15 వ తేదీని రాయపేట బాలాజీ నగరులో పోలీసు అధికారి శ్రీ యస్. యస్. ముత్తుస్వామిపిళ్ల భార్య వేలమ్మను హత్య చేసెనను నేరమునకై సెషన్సుకు విచారణకు పంపబడిన ముద్దాయి కాశీ విశ్వనాథం అనునతనికేసు యీ దినం హైకోర్టులో న్యా॥ రాజగోపాలన్‌గారు విచారణను ప్రారంభించిరి.

పోలీసు ఇన్‌స్పెక్టరు భార్య హత్య గాథను జూరీవారికి అసిస్టెంటు ప్రాసిక్యూటరు శ్రీ యస్. శివకామినాథన్‌గారు ప్రారంభమున వివరించిచెప్పిరి. ముద్దాయి విశ్వనాథం యేరీతిగా జనవరి 11 వ తేదీ ప్రాంతమున, పోలీసు ఇన్‌స్పెక్టరు ముత్తుస్వామిపిళ్లను కలుసుకొని తాను ఆయన బంధువైనట్లు పరిచయము చేసుకొన్నదీ, ఆ పైని మరునాడు తన స్నేహితుడని ప్రకాశ్ అను వ్యక్తిని ఆయనతో పరిచయము మొనర్చినదీ ఆపోలీసు అధికారి వేరే ఊరికి బదిలీకానుండిన ఆసమయమున యీవ్యక్తు లిరువురు అతని సామానులన్ని మూటలు కట్టుటయందు ఎట్లు సహాయ పడ్డదీ 15 తేదీ పోలీసు ఇన్‌స్పెక్టర్ ఉదయం భోజనానంతరసమయమున యింట్లో లేని సమయంచూచి వేలమ్మను కాళ్ళు చేతులుకట్టి మెడ నులిపి హత్యగావించి ఆమె ఆభరణములు యింట్లోనుండి యితర విలువైన సామాన్లు నగలన్నియేవిధంగాదొంగలించుకొనిపోయినదీ వివరించిరి. 15 తేదీ రాత్రి పోలీసు ఇన్‌స్పెక్టరు యింటికి వచ్చినప్పుడు తలుపుతాళంవేసి యుండుట చూచి భార్యకై ఊరంతా వెదకి ప్రయోజనంలేక పోయిన తర్వాత యింటి తలుపులు బద్దలుచేసి లోనికి ప్రవేసించి పరీక్షించగా ఆమె యొక ఏ. ఆర్. పి. నీటి గుండములో చనిపోయి పడియుండుట తెలిసినది. పోలీసులు దర్యాప్తు చేసి ముద్దాయి కాశీ విశ్వనాథం అనువాడిని తునిపట్టి రాజమండ్రిలో అతని స్త్రీయింట దొంగిలింపబడ్డ ఆస్తితో సహా జన 18 వ తేదీని పోలీసులు పట్టుకొన్నారని, అతని వెంటనున్న స్నేహితుడు మాత్రం యింతవరకు పట్టుపడలేదని, నగలు యితర విలువైన ఆస్తిని దొంగిలించుటకే ముద్దాయి ఘోర హత్యచేసి యుండవలెననియు వివరించిరి. సాక్షుల విచారణ ప్రారంభ మయ్యెను.

జైల్లో బీహారు పోలీస్ సంఘ అధ్యక్షుని నిరాహార దీక్ష

పాట్నా, ఆగస్టు 22: బీహారురాష్ట్ర పోలీసు, జైళ్లు కాపలావాళ్ల సంఘాధ్యక్షుడు పండిట్ రామానందతివారీ గారు బంకిపూర్ జైలులో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించినట్లు తెలుస్తున్నది. దీక్షకు ఉపక్రమించి ఇప్పటికే వారం రోజులైనదట. ఇదివరలో పోలీసుల సమ్మె జరిగినప్పుడు ప్రభుత్వాధికారాన్ని కూలద్రోయడానికి కుట్రపన్నాడని ఆరోపణలను మోపడంచేత, వాటిపట్ల నిరసనగా తివారీగారు ఈ నిరాహారదీక్షకు పూనుకున్నట్లు తెలుస్తున్నది.

ఫ్రాన్సుకు చర్చిల్ ప్రయాణం

ఢోకర్, ఆగస్టు 22: మాజీ బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ నేడు బ్రిటన్ నుండి ఫ్రాన్సులో ఉన్న ఎక్స్‌ఎన్ ప్రాంతాన్నుకు స్వంత పనిమీద ప్రయాణమైనాడు.

రాజాజీకి స్వాగతం

(1-వ పేజి తరువాయి)

పునర్విభజన సమస్యలందు మీరు నిశితమయిన దూరదృష్టితో సలహాచేసి పరిష్కరింపతోడ్పడి, నేడు మీయొక్క సలహా సహాయము, సానుభూతి విశేషానుభవము తమ నాయకత్వము దేశానికెంతో అవసరము.

వదరాసు కార్పొరేషను వ్యవహారాలు మీకు తెలియకపోవు. నగర సరిహద్దులు పెంచుటచేత జనసంఖ్య గుటచేత పౌరులకార్యాలేర్పరచవలసిన కార్యకలాపం ఎక్కువయింది. శిశుపోషణాలయాలు, ప్రసూతి చికిత్సాలయాలు సాకశాలలు మున్నగువాని ఖర్చులకు, నాడింతలు పెరిగిన జనసంఖ్యకు నీటి సరఫరా చేయుటకు

మన జీవితవ్యవస్థ అంతా మహాత్మునికి స్మారకచిహ్నం కావాలి"

గాంధి కళాశాల శంకుస్థాపన సందర్భములో రాజాజీ ఉద్బోధ

ట్రివాండ్రమ్, ఆగస్టు 22 : 'ఇచ్చట ఒక సంస్థ, అచ్చట ఒక సంస్థ నిర్మించి గాంధి మహాత్మునిని మనము జ్ఞాపకముంచుకొను ప్రయత్నము నిరర్థకము. భారత దేశమునందలి ప్రజల జీవితవ్యవస్థ యావత్తు గాంధిమహాత్మునిని స్మారకచిహ్నము గా నుండవలెను' అని భారత గవర్నరు జనరలు శ్రీ సి. రాజగోపాలాచారి గారు నేటి ఉదయము మహాత్మాగాంధి కళాశాల శంకుస్థాపనోత్సవము జరుపుచు చెప్పిరి.

ట్రివాండ్రములో అడుసుపెట్టగానే మనలను విడవబడిపోయిన మహానాయకునిపేరు వహించు సంస్థశంకుస్థాపనోత్సవము గావించవలెనని కోరుట లేనకు చాలా సంతసము కలిగించెనని ఆచారిగారు చెప్పుచు కళాశాలకు గాంధి మహాత్ముని పేరొసంగి కళాశాలా సంస్థాపకులు గొప్ప ఆశలు కల్పించుచున్నారనిరి. ప్రతిసంస్థను గాంధి మహాత్ముని పేరిపిలచి మన మహానాయకునిపేరు నుచరిపోరాదని హెచ్చరించిరి. గొప్పవారి పేరు వహించుసంస్థలు నేకములున్నవి గాని ఆ పేర్ల అర్థము నెవ్వరు జ్ఞాపకముంచుకొనుట లేదనిరి. ఒకానొక సంస్థపేరును మనము సాధారణముగా మరచిపోదుమని ఆయన చెప్పుచు ఈ సందర్భమున అట్లు జరుగకుండుటాకయనిరి. ఈ కళాశాలలో స్త్రీస్థులై నట్లు బాలకులు గాంధిమహాత్ముని పేరు, గాంధి మహాత్ముని ఉపదేశములను స్మరించుటకు ఈసంస్థ స్థాపింపబడెనను విషయమును జ్ఞాపకముంచుకొనవలెననిరి. ఇతర కళాశాలలలో ఈ స్త్రీస్థులను బాలబాలికలకంటె ఈ కళాశాల బాలబాలికలు మహాత్ముని ఆశయములకు ఎక్కువ సన్నిహితముగా నుందురని ఆశించిరి.

భారతదేశప్రభుత్వము, భారతసంఘము భారతీయుల జీవితపద్ధతులు గాంధిమహాత్ముని స్మారకచిహ్నముగా నుండవలెననిరి. ఇక్కడ ఒకసంస్థ అక్కడ ఒక సంస్థల ప్రయోజనము లేదనిరి. మనకు ప్రాణము నిచ్చుచున్న వాయువును బంధించుట యెంత దుష్కరమో మహాత్ముని ఒక్కచోట బంధించుట అంత దుష్కరమని ఆచారిగారు చెప్పుచు భారతదేశ ప్రజల జీవితమంతయు దాని సౌశీల్యము నందు మహాత్ముని బంధించవలెననిరి. ప్రతి వారు, గృహస్థయినను, చిన్నదుకాణదారయినను, పాకీవాడైనను, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడైనను ప్రధానమంత్రియైనను తమ పనిని చక్కగా నిర్వర్తించిన యెడల, తమ బాధ్యతలను, ధర్మములను చక్కగా నిర్వర్తించినయెడల మహాత్ముని ఆశయములను నెరవేర్చినవా గగుదురనిరి. ఈ కార్యక్రమము మహాత్మునికి ప్రియమైనది, ఈ కార్యక్రమము మహాత్మునికి ప్రియమైనది అని చెప్పుటకు వీలులేదు. ఆయన జీవితము సముద్రమైనది. ఎన్నివిధముల బోధించవలెనో అన్ని విధముల గాంధి మహాత్ముడు మనకు బోధించెను. మన మేపనిచేసినను, ఎట్టి ఆలోచనలు చేసినను, ఎట్టి కోర్కెలు కోరినను ఆయనను మనము జ్ఞాపకముంచుకొనవలెననిరి. అప్పుడే మనము ఆయన ఆశయములను నెరవేర్చినవారమగుదుమనిరి.

సంస్థానమునందు హిందువులలో అన్ని వర్గములవారికి జేవాలయ ప్రవేశ హక్కు గల సమయమున తాను సంస్థానమునకు వచ్చియుండెనని, ఇది హిందువుల మనసులలో విప్లవాత్మకమగు నూర్పుకు చిహ్నమని ఆచారిగారు చెప్పుచు మరల తాను సంస్థానములో పక్షప్రతినిధి ప్రభుత్వ వేర్పడినప్పుడు వచ్చెననిరి. విప్లవాత్మకమగు ఈ మార్పులను చూచుటకు తాను జీవించియున్నందుకు ఆచారిగారు సంతసించిరి. స్వాతంత్ర్యము సాధించుట సులభమేయని ఇచారిగారు చెప్పుచు ఆ స్వాతంత్ర్యము ప్రజలకు ప్రయోజన కరమగునట్లు చూచుట కష్టమనిరి. మన కృషిలో నుగుణత్యాగ మహాత్ముని స్మృతి మనకు తోడ్పడునని ఆశించిరి.

ట్రివాండ్రముకు రాజాజీ ఆగమనము

గవర్నరు జనరలు శ్రీ సి. రాజగోపాలాచారిగారు తన వైదిక కార్యదర్శితోను, పత్రికా విభాగ ప్రతినిధులతోను నేటి ఉదయము గవర్నరుజనరలు విమానములో ట్రివాండ్రమ్ చేరిరి. దివాన్ బహదూర్ మహారాజా గారు విమానాశ్రయమునకు గవర్నరు జనరలును ప్రత్యుద్గమనము చేసి స్వాగతమొసంగి ఆయనను తన మంత్రిగృహమునకు తీసుకొనిపోవుచున్నారు. మహారాజాగారి సుదర్శనభవనములో గౌరవ ఫలహారము గావించిన తరువాత గవర్నరు స్వీకరించినమీదట గవర్నరుజనరలు ట్రివాండ్రం పరిసరప్రదేశమును పట్టణమును చూచుటకు బయలుదేరి అచ్చట

ట మహాత్మాగాంధి కళాశాలకు శంకుస్థాపనము గావించిరి. ఈ కళాశాలను నాయర్ సేవాసమితివారు నిర్మించుచున్నారు. ఈసంఘము భారతసేవక సంఘసభ్యులపై స్థాపింపబడినది. కళాశాల 50 ఎకరములలో ఒక గుట్టమీద నిర్మింపబడుచున్నది.

స్థానిక సంస్కృత కళాశాలా ప్రధానాచార్యుడు పండిత గోవిందపిళ్ళై గారు సంస్కృతములో ఆహ్వాన పత్రమును చదువుచు మహాత్మాగాంధి కళాశాల శంకుస్థాపనజరిపి గవర్నరు జనరల్ గాంధిమహాత్మునికి అత్యంతప్రియములైన సత్యాహింసలను ప్రతిష్ఠించు సంస్థకు బీజమనాటు చున్నారనిరి. ఈకళాశాల నిర్మాణమువల్ల సంఘమువారి జాతీయాశయములు సఫలతజెందునని నాయర్ సేవాసంఘాధ్యక్షుడు శ్రీ గోవిందమీనన్ గారు చెప్పిరి.

ప్రజల ఉత్సాహము

స్వతంత్ర భారతదేశ ప్రథమ భారత గవర్నర్ జనరల్‌ను తిలకించుటకు గొప్ప జనసమూహము విమానాశ్రయముద్ద చేరియుండెను. విమానాశ్రయమునుండి అతిథి గృహమువరకు 5 మైళ్ళ పొడుగున ప్రజలు యిరువైపుల నిలిచియుండిరి. త్రోవయంచలిక్షణములు, తోరణములతోను, పతాకలతోను మనోహరముగా అలంకరింపబడియుండెను. ప్రజలందరికి రాజాజీని వీక్షించు ఆశకాశ మొసంగుటకుగాను గవర్నరుజనరలు కారు మెల్లగా వెళ్లెను. కాగా కళాశాలా భవనద్వారమువద్దకు వెళ్లగానే కళాశాల పాలకవర్గ సభ్యులు రాజాజీకి స్వాగతమొసంగెను. ప్రత్యేకముగా నిర్మింపబడిన పందిరిలో ప్రధాని, ఇతర మంత్రులు, ఎసెంబ్లీ అధ్యక్షుడు, మేయరు, ప్రముఖ కాంగ్రెస్ వాదులు ఉపవిష్టులై యుండిరి. గవర్నర్ జనరలును పుష్పమాలాలంకృతుని గావించిరి. రాజాజీ వేదికపైకి యెక్కుచుండగా 'జనగణమనఅధినాయక' అను గీతమును, గాంధిమహాత్మునికి అత్యంత ప్రియమైన వైష్ణవ జనతో గీతమును త్రాయముగా పాడిరి. (అ. ప్రె.)

వస్త్ర వ్యాపారస్థుల విన్నపం

బొంబాయి, ఆగస్టు 22 : అ.భా. గుడ్డనూలు సంఘమువారు తమ రెండుకోటుల సమావేశమును నేడు ముగించుచు, సరకార సంఘములద్వారానూ, ప్రభుత్వాధీనంలోని ఇతర సాధనములద్వారానూ గుడ్డ అమ్మకం జరిగిందంటేనని భారతప్రభుత్వం ఆలోచిస్తున్న సందర్భంలో ఆట్టి వైఖరి వలన ప్రత్యేక గుర్తుకాణదారులు గిడ్డుము పోవుదురుగనుక, వారి జీవనోపాధి గుడ్డల వ్యాపారమేగనుక, కనీసం వ్యాపారాభివృద్ధి దృష్ట్యానైనా ఇట్టివైఖరిని విసర్జింపవలెనని ప్రభుత్వమునుకోరుచూ ఒక తీర్మానంలో ఉద్ఘాటించిరి. ఇట్టి వైఖరివలన అనుకున్న ఫలితములు కలుగవని, ప్రత్యేక దుకాణదారులద్వారా అమ్మకంజరుపుటా గట్టి అజమాయిషీ చేయుచుండ వలసినదని వారు అర్థించిరి.

అస్సాంలో అడవులు: పాకిస్థాన్ అక్రమాక్రమణ

షిలాంగ్, ఆగస్టు 22 : పశ్చిమ పాకిస్థాన్ రిజర్వుతెగవారు పరిష్కరించుటకు నెలకల్పబడిన అంతరధిపతి పరిహార్థ సంఘములో భారత యూనియను ప్రతినిధియగు శ్రీ గోపీనాథ్ కుమార్ బోర్దోలోయి గారు ఇండియా ప్రభుత్వ విదేశాంగశాఖ వారితో చర్చలు జరుపుటకు ఢిల్లీ వచ్చియున్నారు. పాకిస్థాను ఫ్రాంటియర్ డిపార్టుమెంటు వారు ఆసామ్ రాష్ట్రములోని లుషాయి హిల్లులోని ఫ్రాంటియర్ ప్రాంతములను అక్రమముగా ఆక్రమించిన విషయమై చౌదరి గారు విదేశాంగ శాఖవారితో చర్చలు జరిపెదరు. అక్రమముగా ప్రవేశించిన వారిని కొందరిని ఆసామ్ ప్రభుత్వమువారు యిటీవల అరెస్టు చేసిరని పాకిస్థాను ప్రభుత్వమువారికి ఫిర్యాదైన అక్షేపణ అందజేసినదని తెలియుచున్నది. చౌదరిగారు రేపు కలకత్తా చేరుదురు. అచ్చటనుండి ఢిల్లీ వచ్చెదరు. నేడు చౌదరిగారు సర్ ఫ్రాంటియర్ డిపార్టుమెంటు కార్యదర్శితోను, ఇతర అధికారులతోను సమావేశమైనారు. ఆ సమావేశమునకు తమ ప్రభుత్వమువారు ఒక ప్రతినిధిని పంపుదురని విదేశాంగ శాఖవారు ప్రభుత్వమునకు అందజేయుచున్న నివేదికలందలి మూల సిద్ధాంతము నిర్లక్ష్యముచేసిరి. కనుక ఒకేంబర్ బజారులోని ఆసామ్ రాష్ట్రపు కొల్వలలో పడియుండుట చూచెను. గూండాలు వంటచే పారిపోయిరి. గాయపడినవారిద్దరూ ఆస్పత్రికి చేర్చబడిరి. సంపాదకుడు మూడు గంటలలో ప్రాణములు విడిచెను.

పోలీసులు దర్యాప్తు గావించుచున్నారు. ఈ సంఘటన నగరవాసు లందరినీ విభ్రాంతులను చేసినది. ఇంతే కథమాస్టరు ముస్లిములు అసమానమునపై అరెస్టు చేయబడిరి. సుల్తాన్ బజారులోని పాఠశాలన్నియు మృతిచెందినవారి పట్ల గౌరవ సూచకముగా మూసివేయబడినవి. విద్యార్థులు క్లాసులను మానివేసిరి.

యుబుల్లాఖాన్‌కు భార్య, ఒకబిడ్డలు. జాతీయవాదులలో అతనికి మంచి పేరు ఉన్నది. హైదరాబాదు ఇండియన్ యూనియన్‌లో చేరి, బాధ్యతాయుత ప్రభుత్వం స్థాపింపవలెనని అతడు తన పత్రికలో ఉద్ఘాటించేవాడు. అతనికుటుంబమునట్లు అందరూ సానుభూతి ప్రకటించుచున్నారు.

ఇండియా జాప్యం చేయు రాదనిప్రావేశచార్య హెచ్చరిక

మద్రాసు, ఆగస్టు 22: "హైదరాబాదులో ప్రస్తుతానికి కమ్యూనిస్టు ఉపద్రవం ఆట్టే లేకపోయినా, ముందుముందు విజృంభించే సూచనలు లేకపోలేదని సంస్థానకాంగ్రెస్ కార్యదర్శి డి. జి. బ్రహ్మచారాచార్య నేడొక ప్రకటనలో హెచ్చరించెను.

హైదరాబాదుపై సత్వర దైనికచర్యలు తీసుకోక భ్రాంతిప్రభుత్వం నిర్లక్ష్యం గాని, ఆలస్యంగాని చేస్తే ఈ అవకాశమును కమ్యూనిస్టులు స్వార్థమునకు బాగా ఉపయోగించుకోగలరనకూడా ప్రాణేశాచారి హెచ్చరించెను.

"హైదరాబాదుపై ఇండియా దండెత్తుట ఉభయులకూ నష్టకరమేగాక, కమ్యూనిస్టుల ప్రాబల్యమునకు హేతువగుచుంది. ఇండియా దేశీయదిగా ఆంధ్రదేశ నెత్తిపెట్టగలదని నిజాంవారు భ్రాంతికాకుండి కమ్యూనిస్టులను చేరదీస్తున్నారు. ఈవిధానమునుసరించియే ఇండియా హైదరాబాదుల వివాదము త్వరగా అటు, ముక్తకలతోటు ఇటు కమ్యూనిస్టుల చర్యలు నెచ్చిపోగలవని మనలను రక్షించెస్తున్నాడు. కాగా, మత దురహంకారులకూ, కమ్యూనిస్టులకూ సంస్థానంలో బలంగాని ప్రజల సానుభూతి గాని లేదు."

నైజాములో రైలుమార్గ విచ్ఛేద ప్రయత్నము

హైదరాబాదు, ఆగస్టు 22: నైజాము ప్రభుత్వము యీక్రింది రీతిగా నేడొక ప్రకటన చేసెను:-

సుమారు 50 మంది నికిల్రాబాదు కాజీపేట రైలుమార్గమునందలి ఆలేరు స్టేషనుకు సంగపల్లి స్టేషనుకు మధ్య రైలుమార్గము ప్రక్కను ఉన్నటువంటి పైప్లేకూలీల పనిచుట్టలపెట్టెను ఆగస్టు 20 వ తేదీ అర్ధరాత్రి సమయమున ప్రద్దులాగట్టి తెరచి జాయింట్లోనున్న గడ్డపారలను స్వాధీనము చేసుకొనిపోయిరి. అక్కడ కాపలాగా ఉన్న మనిషిని కొట్టిరి. కాని అంతకు మించి ఏమీ కలుగ చేయలేదు.

ఇండియాలో చేరుటకు గ్రామాల సంసిద్ధత

నాగపూరు, ఆగస్టు 22 : హైదరాబాదు సంస్థానంలోని 250 గ్రామాలు నిజాం అధినేతయని కూడుతూతెరిగి స్వాతంత్ర్యము ప్రకటించుకొన్నటు, మీరు భారత యూనియన్‌లో చేరిపోవుటకు సుముఖులుగా ఉన్నట్లూ, సంస్థాన కాంగ్రెస్ కార్యాచరణ సంఘాధ్యక్షుడు డి. జి. బిందూ నేడిక్కడ ప్రకటించెను. ఈగ్రామములు స్వయంపరిపాలన సాగించుచున్నట్లుకూడ ఆయన తెలిపెను.

కిసాన్‌దళములు, సంస్థాన కాంగ్రెస్ వారులు ఏ విధంగా రజాకార్లనూ, నిజాం పోలీసులనూ ఎదుర్కొంటున్నదీ, ఏ విధముగా పరాజితులైన రజాకార్లు తమ యూనిఫారములు విసర్జించి సంస్థ సభ్యత్వమునుపకు రాజీనామాలిచ్చి వేయుచున్నదీ, ఏ విధంగా వారు సరిహద్దులలోని తీవ్ర ప్రతిఘటనకు తాళలేక సంస్థాన రాజధాని ప్రాంతములకు పారిపోయి వచ్చుచున్నదీ డి. జి. బిందూ నేటి ప్రకటనలో వివరించెను.

హింగోలీవద్ద నైజాం సేనల కేంద్రీకరణ

నాగపూరు, ఆగస్టు 22 : నాగపూరులోత్వరలో హైదరాబాదు సంస్థానకాంగ్రెస్ కార్యాలయ మొకటి స్థాపింపబడునని కార్యాచరణ సంఘ సభ్యుడు డా॥ మేల్కోటే నేడు తెలిపెను. ప్రస్తుతము మద్రాసు, బొంబాయి, ఔజవాడలలో మూడు కార్యాలయములు పని చేయుచున్నవి.

ఆకోలాజిల్లా (బీరార్, భారత)లోని బాసింపట్టణమునకు 40 మైళ్లదూరంలో హింగోలీ వద్ద సంస్థాన సైన్యములు, కొలిసఖ, రజాకార్లు కలిసిన ఒక సాయుధ సేనానివరూ మంచబడినదని, అన్నిటికంటె పెద్దదైన ఈ సేన సంఖ్య 500 ఉండునని, బాసింలో సంస్థాన కాంగ్రెస్ సంతోషిస్తే 75 శాతం రక్షణార్థులకు సర్వవిధ సహాయము చేయుటకు సంసిద్ధులై వున్నారని డా॥ మేల్కోటే ప్రకటించెను.

పరిష్కారమునకు ప్రముఖుల సూచనలు

హైదరాబాదు, ఆగస్టు 22 : ఇండియా హైదరాబాదు వివాదములను శాంతియుతముగా పరిష్కరించుటకు హైదరాబాదు నందలి కొందరు ప్రముఖ వ్యక్తులు క్రింది మూడు సూచనలను చేయుచున్నారు.

(1) యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీ నాయుడు ఉభయ ప్రభుత్వములకూ మధ్య సర్దిత్వియను నెలకొల్పవలెను. ఉభయ ప్రధానులనూ సమావేశము కూడ చేసి చర్చలు సాగింపవలెను.

(2) ఇది ఇష్టముగాకపోతే, ఇండియా, పాకిస్థాన్ గవర్నర్ జనరలుల మధ్యన కార్యత్వమును కోరవలెను.

(3) మూడుపక్షముగా ఐక్యరాజ్య సమితికి వివాదములను గూర్చి నివేదించి చేయవలెను. (యు. ప్రె.)

నైజాం సంస్థానంలో శేతజాతివారు

న్యూఢిల్లీ, అతిప్రమాదస్థితి ఏర్పడినప్పుడు హైదరాబాదు సంస్థానంలోని 3,4 వందలమంది యూరపియన్లను తప్పించుటకు యూరుగ్ విమానములు సంసిద్ధమని స్టేట్స్‌మన్ పత్రిక నేడు ప్రకటించినది.

ఆస్ట్రేలియన్లు, కెనడియన్లు, అమెరికన్లు కూడా సంస్థానంలో వున్నారట. ఢిల్లీ

స్టాలిన్, మాలటావ్‌లతో మిత్రమండలి ప్రతినిధుల సమావేశం

ఇదే తట్టకడపటి సమావేశం కావచ్చునని అభిజ్ఞుల అభిప్రాయం

మాస్కో, ఆగస్టు 23 : పాశ్చాత్య మిత్రమండలి ప్రతినిధులు మాస్కో, స్టాలిసులను సందర్శించవచ్చునని, బెర్లిన్ దిగ్బంధన నివారణకై జరుగుచున్న క్రెమ్లిన్ సమావేశ పరంపరలో, యిదే కట్టకడపటి సమావేశం కావచ్చునని తెలియుచున్నది.

మిత్రమండలి ప్రతినిధులు, రాజ్యాంగ సంస్థ సాంప్రదాయము ననుసరించి మొదటగా మాలటావ్‌ను, అటుపిమ్మట మార్షల్ స్టాలిన్‌ను కలుసుకొనెదరని, కడపట, సోవియట్ విదేశాంగ మంత్రిని తిరిగి కలుసుకొని సంభాషించెదరని, అభిజ్ఞులు అనుకొనుచున్నారు.

మిత్రమండలి ప్రతినిధులు స్టాలిన్‌ను కలుసుకొని సంభాషించినా లేక, సంభాషణల అనంతరం, పర్యవసానమును తెలుపుకూ, మిత్రమండలి రాయబారులు, సోవియట్ రాజ్య సంయుక్తముగా ఒకేసారి వాళ్లు రాజధాని నగరములో ప్రకటనలు జారీచేసెదరని, జూలై 31 వ తేదీ లగాయతు యిప్పటివరకూ సాగుచున్న సమావేశముల ఫలితం యెట్లు పరిణమించినదీ యీ ప్రకటనలో స్పష్టము చేయబడునని, అభిజ్ఞుల మతము.

విభేదముల పరిష్కారమునకు తమ మధ్యలేవో, మిత్రమండలి ప్రతినిధులు, మాలటోవ్‌కు సూచించెదరు. రష్యన్ అధికారులు, యీ మధ్యలను సూత్రప్రాయముగా నైనా అంగీకరించేయెడల, యేవిధమైన ఆలస్యములేకుండగ, అగ్రరాజ్య చతుష్టయ సమావేశమునకు-బహుశః ప్యారిస్‌లో సెప్టెంబరు 20 వ తేదీన ఐక్యరాజ్యసమితి సమావేశము జరుగుటకు పూర్వమే, ఒక తేదీ నిర్ణయింపబడునని అనుకొనుచున్నారు.

పశ్చిమరాజ్య ప్రతినిధులు మస్కోలో సమావేశములలో సామరస్య సాధనకు ప్రధానమైన సూత్రాంశాలపై ఎంతవరకు దిగవలసి వుంటుందో అంతవరకూ ఇది రకే దిగవని కూడా నిమయజ్ఞులు అభిప్రాయ పడుతున్నారు.

జర్మనీ భవిష్యత్తును ఈ సూత్రాంశాలపై సంప్రతించి నిర్ణయించుకోడానికి రష్యనులు అంగీకరించినట్లయితే, అతిస్వల్ప కాలంలోనే నాల్గు అగ్రరాజ్యాల రాయబారులు సమావేశం కావడానికి వీలు ఏర్పడుతుందని ఇక్కడ అభిప్రాయ పడుచున్నారు. అగ్రరాజ్య చతుష్టయ సమావేశం జరిగితే బహుశః పారిస్‌లోనే జరుగుతుంది. ఇట్టివారు వెలలోనే ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం జరగబోయున్నది. కాబట్టి అగ్రరాజ్య చతుష్టయ సమావేశానికి ఆట్టేవ్యవధివుండదనికూడా చెప్పవచ్చు.

జర్మనీ సమస్య పరిష్కారానికి తాము మాస్కో ప్రభుత్వంతో ఏవిధంగా వ్యవహరించవలసిందీ ముగ్గురు పశ్చిమ రాజ్య ప్రతినిధులూ ఒక అభిప్రాయానికి రావలిగారు. తీగు తమ పరతులను మాలటోవ్‌కు అందజేస్తారు.

పశ్చిమరాజ్య ప్రతినిధుల సమాలోచన

మాస్కో, ఆగస్టు 22 : మాస్కోలో ఉన్న మూడు పాశ్చాత్యరాజ్యముల రాయబారులు నేడు అమెరికా రాయబారి బెడెల్ స్మిత్ గృహంలో సమావేశం అయినారు; సమావేశం బెడెల్ స్మిత్ కోరికమీద జరిగినది. అమెరికా రాయబార కార్యాలయంలో సహాధ్యాయిగా పనిచేయుచున్న ఫాయ్ కొహార్ కూడా సమావేశంలో పాల్గొనెను.

పాశ్చాత్య రాయబారులు సంగతి సందర్భాలన్నీ తమలో తాము సమగ్రంగా చర్చించుకొనిరి; సంభాషణలు సమాప్తమైన పిమ్మట, రాయబారులు ముగ్గురూ కలిసి బెడెల్ స్మిత్ నివాసంలోనే భోజనము చేసిరి.

సమావేశం మొత్తం రెండు గంటలసేపు పట్టెది. రష్యా పాశ్చాత్యరాజ్యాల రాయబారాల గురించి ఇవాళ ఇక కొత్తగా తెలియదగిన వార్తలు విశేషాలు ఏమీ ఉండవని ఆమెరికా కార్యాలయం ప్రతినిధి ఒకరు నేటి సమావేశ రికార్డు ప్రకటించెను.

ఈ ప్రకటనలోట్టి పాశ్చాత్య రాజ్యముల రాయబారులు క్రెమ్లిన్‌లో రష్యన్లకి 7 వ పాలి ఏర్పాటు చేయుమని కోరిన సమావేశం రేపుగాని జరగదని ఊహించవచ్చు నుచున్నారు.

పాశ్చాత్య రాయబారుల సమావేశం సమాప్తమైన వెంటనే, బ్రిటన్ ప్రత్యేక రాయబారి ఫ్రాంక్ రాబర్ట్స్ అమెరికా ప్రతినిధి గృహంనుండి బ్రిటిష్ కార్యాలయమునకు తిరిగి వచ్చెను. ఇరాక్ అధ్యక్షుడు ఆయన జైనమో స్టాలిన్‌గారు జరుగనున్న ఒక ఫుట్‌బాలు పందెమును దర్శించుటకు వచ్చెను.

బెర్లిన్‌లో తూర్పు పశ్చిమ మండలముల పోలీసులకు సంఘర్షణ రంగంగా ఉన్న సెంట్రల్ డామ్ స్క్వేర్ ఇవాళ సాయంత్రం మళ్లీ ప్రశాంతస్థితికి వచ్చినదనీ, నగరంలో పోలీసులకు జరుగుచున్న పోట్లాటలు మొత్తంమీద ఈషణంగరకు మళ్లీ ప్రజ్వలించలేదనీ తెలియవచ్చినది. చాకులో బ్రిటిష్‌వారి భాగంలో పరిహాస్యగీతము అనుకొని బ్రిటిష్ అమెరికన్ మిలిటరీ కారులు గస్తీతిరుగుచున్నవి. కాని సోవియట్ భాగంలో మాత్రం రష్యన్ మిలిటరీ పోలీసులు ఎప్పటి వలెనే ఇంతవరకూ తిరిగి కనపడంలేదు.

లండన్‌లోని నైజాం ఏజెంట్ జనరల్

ఇటీవల కరాచీ వచ్చి వెళ్లుట

కరాచీ, ఆగస్టు 22: బ్రిటన్‌లోని నిజాం ఏజెంటు జనరల్ మీర్ నవాజ్ జంగ్ బహదూర్ గతవారం కరాచీకి వచ్చి, కొద్దిరోజులుండి తిరిగి లండను వెళ్లినదని అభిజ్ఞ వర్గాలద్వారా ధ్రువపడుచున్నది.

భద్రతా మండలిలో నిజాం ఫిర్యాదును పిరియూ ప్రతిపాదిస్తుందా లేదో ఆధికారరీత్యా స్పష్టపడలేదు.

లోని బ్రిటిష్ హైకమిషనర్ ఆగూ విదేశప్రభుత్వాల తరపున సేజర్ ప్రైస్ సహాయంతో వీరివందరినీ భాగీచేయించుటకు ప్రయత్నించుచున్నాడు. సాధ్యమైనంతవరకూ వీరంతా హైదరాబాదు నగరమునకు చేర్చుకోలేనని ఆదేశించబడినది. (యు. ప్రె)

ఆచార్య భన్సాలీ నిరాహార దీక్షావిరమణ

నాగపూర్, ఆగస్టు 22 : నిజాం సంస్థానంలోని భూస్వామ్యవర్గములకు మంత్రాపదేశం చెంది, యిప్పటికి 14 రోజులుగా నిరాహారదీక్షను సాగించుచున్న ఆచార్య భన్సాలీ, ఈ నెల 28 వ తేదీ అనంతరం తన దీక్షను విరమించవచ్చునని, హైదరాబాద్ సంస్థాన కాంగ్రెస్ ప్రముఖుడు డా॥ జి. యస్. మెల్కోటే ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించెను. గవర్నర్ జనరల్ సి. రాజగోపాలాచారిగారు, వార్ధా ప్రయాణం సందర్భములో, ఆయనను భన్సాలీ కలుసుకొని, తన నిరాహారదీక్షను విరమించవచ్చునని మెల్కోటే తెలిపెను.

గవర్నర్ జనరల్ ఆగస్టు 26 వ తేదీన నాగపూర్‌వచ్చి, ఆ మరుసటి రోజు నే వార్ధాకు వెళ్లగలనని సంకల్పించుకొనెను.

హైదరాబాద్ సంస్థాన కాంగ్రెస్ కార్యాచరణ సంఘాధ్యక్షుడైన డి. జి. బందూ, డా॥ మెల్కోటేగార లిఖితపూర్వకముగా తమ నిరాహారవాదు భన్సాలీకి కలుసుకొని, దీక్షను విరమించవలసినదిగా అయనను అర్థించిరి. కరాచీవ మాదుగా గమ్యములుగా హైదరాబాద్ ప్రజాసమూహము ఎట్లా ఉద్భవిస్థాయికి వెళ్లినదీ వివరించినారట. సంస్థానంలో యింకా 200 గ్రామములు స్వయంత్రమును ప్రకటించుకొని తమంత తామే శాంతి భద్రతలను నెలకొల్పుకొనినవని గూడా మెల్కోటే వెల్లడించెను.

గ్రామకరణం హత్య

విజయవాడ, ఆగస్టు 22: వర్షంగల్లు జిల్లాలోని జన్నవరం, గడ్డలగూడెం అనే గ్రామములపై ఆగస్టు 18 వ తేదీ పట్టపగలు 50 మంది నిజాం రేలిటరీ కౌనుడు, 50 మంది సాయుధ రజాకారు దాడిచేసి కొల్లగొట్టవచ్చినరని ఇక్కడికి వార్తలు వచ్చుచున్నవి.

జన్నవరంలో లింగయ్య అనే రైతు కాల్చివేయబడెను. గడ్డలగూడెంలో గ్రామకరణము, దార్గాదీన్ అనే ముస్లిం స్త్రీ తుపాకితో చంపబడిరి. శవములు గడ్డి మంటలలో దహింపబడెను.

రెండు గ్రామములు కొల్లగొట్టబడినవి. స్త్రీలనగలు, ఖరీ మ గళసూత్రములు గూడా దోచుకోబడినవి. దగ్గర అడవిలోనికి పారిపోవ ప్రయత్నించిన 13 మంది గ్రామస్థులను మిలిటరివారు పట్టుకుని అరెస్టుచేసి తారిజాగా ఇంతవరకూ తెలియలేదు.

ఈ సంఘటనలు భారత ప్రభుత్వానికి తంతి ద్వారా తెలుపబడినవి. (యు. ప్రె.)

హైదరాబాదుకు బ్యాటరీల దొంగరవాణా

బెజవాడలో స్త్రీ అరెస్టు

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, ఆగస్టు 22 : రామిశెట్టి బాలమ్మ అనే 40 ఏళ్ల స్త్రీని నేడు రైల్వే పోలీసు సబిన్‌స్పెక్టరు సి. హెచ్. వీరాస్వామి అరెస్టుచేసెను. 44 బ్యాటరీలను ఆమె మూటకట్టి కట్టుకున్న చీరెకింద దాచి హైదరాబాదుకు రవాణాచేసే ప్రయత్నంలో ఉండగా, ఆమె నమమానించి పోలీసు లరెస్టుచేసినది. కొంగలేనంగా హైదరాబాదుకు పిడికసువులు రవాణాచేసే స్త్రీలను సోదాచేయుటకు స్త్రీ పోలీసులు లేకపోవుటచే రైల్వేపోలీసులు బాలమ్మను సోదా చేయుటలోనూ, అరెస్టు చేయుటలోనూ కొంత ఇబ్బంది పడిరి.

కార్యదర్శిగారు అనే ముస్లిము నిన్న నిక్కడ మాట్లాడారని అనే అనుమానంపై అరెస్టు చేయబడినారు. వర్తకం పేరుతో యూనియన్ ముస్లిములకూ, ఇతర పోలీస్ ముస్లిములకూ మధ్య ఇతేద ఉద్రేకాలు చోటుచేసుకున్నట్లు తెలిసినది.

కావలెను

తెలుగు ఏరియాలోని మిషన్ హాస్పిటలుకు అనుభవము గల గ్రాడ్యుయేటులో నర్సులు కావలెను. వివరములకు బాక్సు నెం 1332 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

అమ్మకము

ప్రోక్ యినుప పెనములు, దాదాలు, కుంపట్లు, గిలకలు, తూకపు రాళ్ళు, మేడ్ - హోర్ ప్రైమూతలు వగైరా అమ్మకమునకు గలవు. వివరములకు :

Bharat Engineering Works,
45, T.H Road, Washermanpet P O.

అమ్మకము

వ్యవసాయపు మెషినరి, డీజిల్ ఇంజనులు, పంపు సెట్లు, సెంట్రిఫ్యూగల్ పంపులు, ఎలెక్ట్రిక్ మోటార్లు, సరసమైన ధరలకు ఇంటనే స్టాకునుండి కొరకును. లేదా భూవర్డ్ లెటరుపై కొరకును. వ్యాపారవివరములకు వ్రాయుడు.

Larsen & Toubro Limited,
Post Box No. 295,
120, Armenian St., Madras.

కావలెను

కాకినాడ మునిసిపాలిటీ

కాకినాడ మునిసిపాలిటీ ఆయుర్వేద వైద్యశాలలో ఒక కాంపౌండరు ఉద్యోగమునకు రు 30-1-45 స్కేలులో రు 30/-ల జీతముపై అర్హత గలవారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు 30-8-1948 తేదీలోగా దినుగ సంతకముదారుకు పంపవలెను.

(సం) ఎస్. అంకన్న,
కమీషనరు.

14-8-48.

నోటీసు

ఉదకమండలం సబ్ కోర్టులో
S. C. No. 1130 of 47.

వాది : జి. విల్లియమ్స్

ప్రతివాదులు : (1) వెల్లంకి రామారావు s/o వెల్లంకి సుబ్బయ్య, కల్వపాడుల, గన్నవరంతాలూకా, కృష్ణాజిల్లా. (2) అన్నె వెంకటరంగారావు s/o అన్నె సుబ్బయ్య, ఉప్పులూరు, బెజవాడతాలూకా, కృష్ణాజిల్లా.

ఇందుమూలముగా మొదటి ప్రతివాదికి తెలియచేయడమేమనగా, మీరు కమలా కాంతయ్యకు 21-11-44 లో రూ 650 లకు వ్రాసి యిచ్చిన ప్రాంసరీనోటు నిమిత్తమై ప్రాప్తపడిన వాది జి. విల్లియమ్స్ 854 రూపాయలకు టి సబ్ కోర్టులో వేసిన దావా 31-8-48 వ తారీఖున విచారణ జరుగునని తెలియపరచుట అయినది.

ఈ టి, 11-8-48. } (సం) ఎన్. లింగన్,
వాది వకీలు.

మైకాఫి స్వచ్ఛమైనరకం కాఫి. త్రాగుటకు దాగుండును. అది తృప్తినిస్తుంది.
ఉత్పత్తిదారులు:- Oakley Bowden & Co. (Madras) Ltd., 11-12, 1st Line Beach, Madras. 1.

వీము
నివర్జన్ వల్ల
రిఫైన్డ్
కావచ్చును
డి-నివర్ అనగా పిత్త కోస దోష పరిహారము

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St. Madras

ప్రకాశంగారి జన్మ దినోత్సవం

ప్రముఖుల పొగడ్తలు

నెల్లూరు పట్నం, ఆగస్టు 23 : "ఆంధ్రులు అనేకవిషయములలో వెనుకపడియున్నారు. ఎందువలన ఇట్లు జరుగుచున్నదని తరుచు ప్రశ్నించుకొనుచున్నాను—కాని ప్రత్యుత్తరము లభించుటలేదు. ఆంధ్రుల కొకవినూత్న కార్యాచరణోత్సాహము నిచ్చి, ఐకమత్యమును పెంపొందించి, వారి గౌరవప్రపత్తుల నధికమచేయుటకై, తాత్కాలిక భేదాభిప్రాయములను విస్మరించి శ్రీ ప్రకాశం నాయకత్వ స్థానము నలంకరింపవలెను. శ్రీ ప్రకాశం చిరాయువులుగా జీవించి, ఇట్టి ఆదర్శస్థితికై పనిచేయగలరని ఆశించుచున్నాను" అని శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నిన్న సాయంకాలము ఆంధ్ర విద్యాన సమితి శ్రీ ప్రకాశం జన్మదినోత్సవ సందర్భమున ప్రసంగించుచూ చెప్పిరి. కార్యక్రమమునకు శ్రీ ఖాసా సుబ్బారావు అధ్యక్షతవహించిరి.

శ్రీమతులు అనసూయ, సీత ప్రార్థన చేసిన తరువాత శ్రీ ఖాసా సుబ్బారావు మాట్లాడుచూ ప్రకాశంగారికి త్యాగశీలత నుంచి స్థైర్య ముద్భవించినదనిరి. శ్రీ ప్రకాశం ఒక మహాశక్తికలిగిన యంత్రము. ఆ యంత్రమును సక్రమముగా నడపిన, అది ఎంతెంతో పనిచేయకలదు—అది మనకెంతెంతో లాభదాయకము కాగలదు. గాంధీ, నెహ్రూలవలె ప్రకాశం ప్రజాదరణను పొందిన నాయకుడు. ఆయన పై నాయకత్వము నెవ్వరునూ రుద్దలేదు. నేడు హైదరాబాదు ఒక సమస్యగా పరిణమించినది. ప్రజలను ఉత్సాహపరచు నాయకుడు ఒక్క ప్రకాశంమాత్రమే. ప్రజల కిట్టిసమయములో స్థైర్యోత్సాహములను కల్గించుటకు వీలైన స్థానములో ప్రకాశంగారిని ఉండనిచ్చుట అవసరమని సుబ్బారావుగారనిరి.

శ్రీ బులుసు సాంబమూర్తి మాట్లాడుచూ, ప్రకాశంగారి పుట్టినదినము 26 తారీకునాడుకాని 22 నాడు కాదనిరి. కాని 23 నాడు రాజాజీ వచ్చుచున్నాడు కాన, ఈ జన్మదినోత్సవ వక్తలకు తీరిక ఉండదు. ప్రకాశం పుట్టిన దినమునకు కూడా రాజాజీ అడ్డుపడుచున్నాడు? రాజాజీ ఎప్పుడూ ప్రకాశంగారికి అడ్డే! నేటి ప్రభుత్వం బ్రిటిష్ ఒరవడిప్రకారమే నడచుచున్నది. మార్పులలేవు. ఇది ప్రజారాజ్యమా? నుంత్రులకు ప్రజాదృష్టి ఉండవలెను. అట్టి దృష్టికలవారే ప్రజాస్వామిక పాలకులు. నైజాం సరిహద్దు ప్రజల కష్టములను దీర్చుటకు మన ప్రభుత్వమువారు వెనుకాడుచున్నారు. హైదరాబాదు కాంట్రాక్టులకు వసతులులేవు. ఈ ఆపద నుంచి మనలను రక్షింపగలిగినవాడు ఒక్క ప్రకాశంమాత్రమేనని సాంబమూర్తిగారనిరి.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు, ప్రకాశంగారికి స్థైర్యం జనతో వచ్చినదనిరి. చిన్నప్పుడు రౌడీలతో తిరిగినప్పుడు, నాటకాలలో వేషములు వేసినప్పుడు, రాజమండ్రి మ్యునిసిపల్ చైర్మన్‌గా నిలబడినప్పుడు, న్యాయవాదిగా పనిచేసినప్పుడు, కాంగ్రెసు నాయకుడుగా ఈనాటివరకు, ఒకేవిధమైన స్థైర్యోత్సాహాన్ని ప్రకాశంగారు ప్రదర్శించుచున్నారు. వారు నేడు మనకు ప్రధానిగా ఉండకపోవుట మన దౌర్భాగ్యము. ఇతర దేశములలో దేశసేవ చేసిన మహానాయకులకు ఆదేశ ప్రభుత్వం ఎంతెంతో ఆదరణచేయును. కాని ప్రకాశంగారు పుట్టిననాడెంత భాగ్యవంతుడో, నేడునూ అంతమాత్రముగనే యున్నారు. పైగా మనవారు కొందరు ఆయన డబ్బును తినుచున్నాడని, కాంగ్రెసు పెద్దలకు కొండెములు చెప్పిరి. ప్రకాశంగారిని, వారిహోదాకు త్యాగమునకు తగినట్లు గౌరవించకుండుట మనకే సిగ్గుచేటని రామకృష్ణరాజుగారు రుపన్యసించిరి.

శ్రీమతి అమ్మన్నరాజా, మాట్లాడుచూ ప్రకాశంగారి స్థైర్యము, ఓపిక, కార్యదీక్షలను గురించి ఉదాహరణ లిచ్చుచూ, ఆయన తనమనస్సులోని విషయములనెవ్వరికీ చెప్పరని కొందరనుకొనుట పొరపాటనిరి. ఆయనపనులు చేసేమనిషి. మాట్లాడకుండుట అనేకుల స్వభావము. ఇట్టివారిని మనకుటుంబములలో చూచుచునే యుందుము. కాని ప్రకాశంగారితో గట్టిగా, సహోపుకముగా మాట్లాడిన చో ఆయన తప్పక మాట్లాడును. ఆయన నిర్విరామముగా పనిచేయగడు ఇంకొకరు ఆయనతో కూడా ఉండలేరు.

శ్రీ గోపాలరెడ్డి ప్రసంగించుచూ, ప్రకాశంగారు తన త్యాగములవలన, స్థైర్యములవలన, అనుభవములవలన, ప్రజాదరణను పొందిన నాయకుడనిరి. ఆయన ఆంధ్రులలోకెల్ల పెద్దవాడుల ఆంధ్రులలో నసే కాదు, దేశములోని పెద్దలలో ఒకడు. ప్రజలకు ప్రకాశంపైన ఉన్నంత గౌరవము మరెవ్వరిపైనూ లేదు. ఈ నాటికి కూడ, ఆయన రాష్ట్రమంతటా పర్యటనలు చేయుచుండును. ఆ ఓపిక, ఆ నేకులు తుదకులకే వింతగొల్పును. అనేక సమస్యలను, చిక్కులను, కష్టములను ఆయన స్థైర్యముగా ఎదుర్కొనెను. ఆయన ప్రవర్తనలో, ఉపాధిలో అతి గంభీరత తీవిఉన్నవి. ఎటువంటి తుపానులేగినను ఆయన నలిపడు—ప్రజలకు సాంత్వనమును నూరిపోయుచునే యుండును. అని శ్రీ గోపాలరెడ్డి ఇంకనూ ఇట్లనిరి. "ఆంధ్ర దేశములో కాంగ్రెసువాదికి ఐకమత్యములేదు. ఘన కాంగ్రెసు ఒకే నాయకత్వమునుక్రింద లేదు. ఒకరిని ఒకరు లోలగించుకొనవలెనని ప్రయత్నములు జరుగుచున్నట్లు, మన రాజకీయ జీవితములలో స్పష్టముగా కనుపడుచున్నది. దేశక్షేమమునకై సంఘటితపడుటకు బదులు, ఒకరిని ఒకరు దిగలాగుటకు ప్రయత్నించుచున్నారు. దీనివలన కాంగ్రెసు ప్రతిష్ఠ చెడుటయేగాక, ప్రజాజీవితము కూడ కలుషితమగుచున్నది. పరిపాలనకూడ చెడిపోవుచున్నది. కలిసియుంటవలసినవారు, విడిపడిపోయి, ఒకరి తప్పులను ఒకరు గోరంతలను కొండంతలుగా ప్రచారము చేయుచున్నారు. ఇంకొకరి తప్పులే తమ బలమనుకొని సంతసించుచున్నారు. నేను ఎవ్వరినీ నిందించుటలేదు. కాని నేనిసలవ ప్రత్యేగ్రుగు బలపడుచున్నారు."

"రాష్ట్రముమాట అటుంచి, భారత రాజకీయప్రభుత్వ రంగములలో నేమి జరుగుచున్నది? మనవారెవ్వరైనా కీలక స్థానములలో నున్నారా? రాయలసీమ సర్కారులకు విభేదములేల? రాష్ట్రమునకై ఇర్విన్ కలసి ఏల పనిచేయరు? రాయలసీమవారు, ఆంధ్రవిశ్వ విద్యాలయములో తమ కళాశాలలనేల కలుపనిష్టపడుట లేదు? వ్యాపారములో గాని, మరి అనేక ఇలేగ విషయములలో గాని మనము ఏల వెనుకపడియున్నాము" అని రెడ్డిగారడిగిరి. ఈ సమస్యలను పరిష్కరించుటకు ప్రకాశంగారు ముందుకురావలెనని రెడ్డిగారుకోరిరి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుచూ, తొమ్మిదుగురు కాంగ్రెసు శాసనసభా పార్టీసమావేశమునుంచి వచ్చుచున్నామనిరి. పార్టీమీటింగులో మద్యనిషేధమును నాల్గుజిల్లాలకు మాత్రమే వ్యాప్తి చేయవలెనని, నాలుగుజిల్లాలను ఇంకనూ మిగల్చవలెనని ప్రభుత్వపక్షీయుల అభిప్రాయము. అదేమనిన కళావెంకటరావుగారు, సమావేశమును వాయిదావేయుమనిరి. రెడ్డి గారుగారు మాత్రము కోపగించుకొనిరి. కాని ప్రకాశం సహనములో ఇట్లులేదు. అన్ని జిల్లాలలో వెంటనే నిషేధమును పెట్టుడని, ఈ ప్రభుత్వపక్షీయులే ఆందోళనలు సాగించిరి. ఏ మైనప్పటికి, ఈ రెండు దినముల పార్టీ సమావేశములలో ప్రకాశంగారిపేరు అనేక పర్యాయములు వచ్చినది. రాక తప్పలేదు. ప్రకాశంగారు సమకన్న ప్రకారమే నిషేధ కార్యక్రమం జరుగుచున్నది. ఆయన సంకల్పసిద్ధుడు కాన నేటికీ ఈ మద్యనిషేధము అనుకున్న ప్రకారము కొనసాగుచున్నది. పవులులోపం చేతిల్ని మాట లిన్ని మార్చుకునే వ్యక్తికాదు ప్రకాశంగారు. ఆయన యెప్పుడూ ఒకే పద్ధతిలో నడుచుచున్నారు. ఆయన నాయకుడని ఆయన వ్యతిరేకులుకూడా అనుచున్నారు. కాని ఆయన కలవవలెనట! ఆయన పెద్దవాడు, నాయకుడని మనకు తెలిసినప్పుడు ఆయనతో మనము కలియవలెను కదా. అనైక్యతాకారణములు ప్రజలకు తెలియును. హిందూ ముస్లిం ఐక్యతకావలెనను నాటి వాతావరణమును సృష్టించి, ఐక్యత అనినలాభము లేదు. ఆయన నాయకుడని అనుకున్నవారు ఆయననను సరింపవలెను. మనరాష్ట్రమంత్రులు చెన్నపట్నమువిషయమై మాత్రమే కొన్ని సిఫారసులు చేసిరని తెలియుచున్నది. మిగిలిన సమస్యలను పరిహరించు సంఘము తేల్చవచ్చునట—కాని చెన్నపట్నం విషయం మాత్రము అట్లు కాదట! దీనికి మన ఆంధ్రమంత్రులు తమ ఒప్పందల సెందులకిచ్చిరి? సణుపురం, బరంపురములలో మన ఆంధ్రులగతి అధ్వాన్నముగనున్నది. వారి మాతృభాష, పత్రికలు అన్నియు నాశనమగుచున్నవి. చెన్నపురిలో కూడా ఇట్లే కావలెనా? ఇప్పుడే రాష్ట్రవిషయములో మనమంత్రులు తప్పుడ్రోవల సట్టిరి. ఇంక ఎన్ని పనులనుచేసెదరో! ఇప్పుడు మనకు ప్రకాశంవంటి నాయకుడు కావలెను. ఆంధ్రత్వమే రూపొందిన ప్రకాశమయినది. ఆయన హృదయంలో ఆంధ్రత్వం తాండవించుచున్నది. నేడా యనమనకు కావలెను. అని విశ్వనాథంగారనిరి.

శ్రీయుతులు వి. యల్. శాస్త్రి, డి. రామస్వామి, కృష్ణశాస్త్రి, గురువులు, నారాయణమూర్తిగారలు మాట్లాడిన తరువాత, శ్రీ సుబ్బారావు ముగింపు మాటలు మాట్లాడుచూ, ప్రకాశంగారికి వ్యాపారధోరణి లేదనిరి. ఆయనను డబ్బు విషయములో అనేకులు మోసము చేయుదురు అనిరి.

సీత అసహాయగారలు జనగణమణ పాడిన తరువాత శ్రీ శ్రీరామమూర్తి వందనములతో కార్యక్రమము ముగిసెను.

తూ. కృష్ణా కాంగ్రెస్

నూతన కార్యవర్గ ఎన్నిక

మచిలీపట్నం, ఆగస్టు. 21 : తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ నూతన కార్యవర్గమును ఎన్నుకొనుటకుగాను మొన్న గుడివాడ తాలూకా కొరిమెర్ల గ్రామంలో శ్రీ మాగంటి అంకినీడుగారి అధ్యక్షతను జిల్లా కాంగ్రెస్ సమావేశం జరిగెను. సమావేశమునకు 68 మంది సభ్యులు హాజరైరి. సభ ప్రారంభించక పూర్వం. కామినేని సుబ్బారావు, కృష్ణారెడ్డి, నుదెయొకరు తమ ప్రమాణ పత్రములను దాఖలు చేయక పోవుటచే సభ్యత్వము కోల్పోయి నారనీ, ఎన్నికలలో పాల్గొనుటకు వారికి అర్హత లేదనీ, అందుచే సభా ప్రదేశంనుండి వెడలి పోవలసిందనీ అధ్యక్షులు వారిని కోరిరి. కాని వారు తమ ప్రమాణ పత్రములను జులై 28న స్వయంగా ఆఫీసు కార్యదర్శికి యిచ్చినామనియు, తమ సభ్యత్వము పోలేదనియు, అధ్యక్షుల రూలింగు సక్రమం కాదనియు వాదించి, ఆఫీసు కార్యదర్శి యిక్కడ ఉన్నాడు కాబట్టి అతని విచారించవలసిందనికోరిరి. దాని నిరాదట అధ్యక్షులు, విచారణ యిదివరకే జరిపితిమనియు, యీ మూడు స్థానాలకు వలసాని నాగభూషణం, పొందుదంగా రావుగార్ల స్థానములకును ఎన్నిక జరిపెదమనియు చెప్పిరి. అంరట పై ముగ్గురు సభాస్థలమునువదలి వెళ్లిపోయిరి. అధ్యక్షుడుఎన్నికలు జరుపుతానని చెప్పిన విషయము నిన్నటి సమావేశ నోటీసులో తెలుపబడలేదనియు, ఎజెండాలో లేని విషయమును సమావేశంలో చర్చించ వీలులేదనియు ఒక సభ్యుడు ఆక్షేపణ తెలియజేసెను. తర్వాత అధ్యక్షులు ఖాళీపడిన స్థానాలకు పేర్లను సూచించవలసిందని కోరగా ఒక స్థానమునకు కామినేని వెంకటప్పయ్యగారి పేరు సూచింపబడెను. వారు ఏకగ్రీవంగా ఎన్నుకొనబడిరి. ఇంకొక స్థానమనకు రాజబాబయ్యగారి పేరు సూచింపబడగా ఎన్నికలు చేతులెత్తు విధానమున జరుగవలెననియు, బ్యాలెటు అనవసరమనియు ఒకపక్ష సభ్యుడు ప్రతిపాదించెను. ఎన్నికలు బ్యాలెటు పద్ధతినే జరుగవలెనని ఇంకొక పక్షము వారు వాదించిరి. కొంతి చర్చ జరిగిన తర్వాత అధ్యక్షులు ఎన్నికలను బ్యాలెటు పద్ధతిని జరుపుటకు అంగీకరించిరి. కాని తమ పక్షంలోని ముగ్గురు సభ్యులు బయటకు వెళ్లిపోవుటచే ఆ పక్షంలో మిగిలిన 23 సభ్యులు, ఎజెండాలో లేని విషయమును చర్చించరాదని నిరసన తెలియజేయుచు బయటకు వెళ్లిపోయిరి. తర్వాత మిగిలిన 36 మంది సభ్యులు యీకింది నూతన కార్యవర్గము నెన్నుకొనిరి. అధ్యక్షులుగా మాగంటి అంకినీడుగారు ప్రధాన కార్యదర్శిగా ఏలేశ్వరపు కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శులుగా తుమ్మల వెంకటకృష్ణారావు, రాజనాల సుబ్బారావుగార్లు. కార్యవర్గ సభ్యులుగా దుగ్గిరాల బలరామకృష్ణయ్య, యార్లగడ్డ వెంకటకృష్ణారావు, ఉప్పల కుటుంబయ్య, సమ్మెటఅక్కయ్య నాయుడు, మంగలపల్లి రాజేశ్వరరావు నందం లక్ష్మీ పెరుమాళ్లు, పామిరెడ్డి వెంకట సుబ్బారావురెడ్డి, సూరపనేని వంకటేశ్వరరావు, ఇంకూలు వెంకటనరసయ్య, మాగంటి సత్యనారాయణమూర్తి, పీరపనేని గోపాలకృష్ణయ్యగార్లు. క్రెడెన్షియల్ కమిటీకి కాజసుబ్రహ్మణ్యం, కోసూరు రత్నయ్య, ఎనిగళ్ల వెంకట్రామయ్యగార్లు ఎన్నుకొనబడిరి. ఎన్నికల సంఘమునకు ఆదిరాజు అమృతేశ్వరరావు, కళంనేని పిచ్చియ్య, కడ్డ మూడి బుల్లి ఆదినారాయణ గార్లు ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

జిల్లా సంఘములో ఎర్పడిన 5 ఖాళీ స్థానములకును కామినేని వెంకటప్పయ్య, నల్లగ్రాపాటి వెంకటసుబ్బయ్య, కోగంటి రాజబాబయ్య, నందిపాటి చలమారెడ్డి, కోడూరు మధుసూదనరావుగార్లు ఎన్నుకొనబడిరని మాగంటి అంకినీడుగారు వ్రాసిరి.

విడిగా వుంటే మయూర్ భంజ్‌కి అనర్థం

సంస్థాన ప్రధాని పటేల్ ఆదేశం

బారిపద, (మయూర్‌భంజ్) ఆగస్టు 21 : ఏ భారతయూనియన్ రాష్ట్రంలోనూ సమైక్యంకాకుండా తమ సంస్థానం ప్రత్యేకంగానే ఉండి పోవాలని మయూర్‌భంజ్ సంస్థాన ప్రజలు పట్టుదలగా ఉన్నారనీ, వారి అభీష్టమును తాము ఎల్లప్పుడూ మన్నిస్తామనీ, సంస్థాన శాఖా మంత్రి సర్దార్ వల్లభభాయి పటేలుకు ఇటీవల తెలియజేసిన మీదట, "సంస్థానం ప్రత్యేకంగా ఉండిపోతే కలిగే అనర్థాలను ప్రజలకు గట్టిగా నచ్చజెప్పవలసిన దని భారత సంస్థాన శాఖా మంత్రి వల్లభభాయి మయూర్‌భంజ్ ప్రధానికి ఆదేశించినట్లు ఇక్కడ ఒక ప్రకటన వెలువడినది.

(మయూర్‌భంజ్ తూర్పు ఏజెన్సీ సంస్థానములలో కల్లా పెద్దది. విస్తీర్ణం 4243 చ. మైళ్లు. 40 లక్షల రూపాయలపైగా ఆదాయం)

శ్రీమతి విజయలక్ష్మి

కలకత్తా, ఆగస్టు 22 : జనీవాలో సెప్టెంబరు మాసమునందు ప్రపంచ ఫెడరేషను కౌన్సిలు సభ జరుగనున్నది. ఆ సభలో ఐక్యరాజ్యముల సంఘములయొక్క ప్రపంచ ఫెడరేషనుకు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ పేరు అధ్యక్షురాలిగా సూచింపబడవచ్చునని తెలియుచున్నది. యిప్పుడు శ్రీమతి విజయలక్ష్మి ఐక్యరాజ్యసమితి భారతసంఘమునకు అధ్యక్షురాలు.

గుంటూరు న్యాయవాదుల సంఘ సమావేశం

గుంటూరు, ఆగస్టు 21: స్థానిక న్యాయవాది సంఘంవారు గతవారంలో సమావేశమై రాజమండ్రిలో యీ నెల 28, 29 తేదీలలో రామపాద సాగర ప్రాజెక్టు మహాసభకు దేశిరాజు వెంకటమంతరావు, పంగులూరి శేష తల్పశాయి, ఆర్. యల్. సోమయాజులు కే. నరసింగరావు, కె. ఎస్. కృష్ణమూర్తి, జై. సాంబశివరావు గార్లను ప్రతినిధులుగా పంపుటకు నిర్ణయించిరి.

ఆ దగ్గుని అరికట్టండి
గ్లైకోడిన్
టెరిప్-వసాకా వాడి
దగ్గుకి అమోఘ మయిన మందు
డాక్టర్లందరూ సిఫారసు చేసే మందు
Telugu
AL 506

ఎండనుండి కాపాడు మీ మిత్రుడు



ఎండగా నున్నరోజులలో ఇంటి వద్ద దాన ఆఫీసులోగాని, బజారుకు లేక నాటకశాలలకు గాని పోయినప్పుడు మీ వద్ద తాతావారి ఓడికోలోన్ సీసాను ఒకటి మీ వద్ద ఉంచుకొనుడు.

గుప్పున వచ్చే దీని పరిమళమును వాసనచూస్తేను, అలసినప్పుడు నొసటిపై కొద్దిగా దీనిని చల్లితేను, రోజంతయు చురుకుగా పని చేయుటవల్ల కలిగే మగత అలుపులు మాయమైపోవును.

దీనికి తోడు ప్రతిరోజూ తాతావారి ఓడికోలోన్ సబ్బుతో స్నానముచేస్తే పగటివేళ పేడిగానున్నూ మీరు పరిశుభ్రముగానూ, తాజాగానూ ఉండగలరు. కమ్మని సువాసనగలది. ఖర సరసము. ఈ సబ్బు అన్నిచోట్లా విరివిగా దొరకును.

తాతావారి ఓడికోలోన్ మరియు ఓడికోలోన్ సబ్బు
ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.



అవి మంచివి
అవే విల్సు

6 అణాలకు 10
అమలులో వున్నచోట లోకలాటాక్సు అదనము.

LONDON

NC/31